Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

మంగళవారం, మార్చి 25, 2025 | సంపుటి - 20 | సంచిక 173 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ఆధార్ అడ్రస్ మారితే అన్నింట్లోనూ మార్పు

డిజిలాకర్‌లో మార్పులపై కేంద్రం ఆలోచన



న్యూఢిల్లీ : ఆధార్‌లో చిరునామాను మారిస్తే అన్ని పత్రాల్లోనూ ఆటోమేటిక్‌గా మారిపోయే వెసులుబాటును కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. ఇందుకు అనుగుణంగా డిజిలాకర్‌లో మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ఇది అందుబాటులోకి వస్తే ఒక్క ఆధార్‌లో మార్చుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. మారిన చిరునామాను ఆధార్‌లో అప్‌డేట్ చేస్తే సరిపోతుంది. దీంతో పాన్‌కార్డు, ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పత్రాలు, ధ్రువీకరణ పత్రాలు వంటి అన్ని పత్రాల్లోనూ

## ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ : హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. 2లో

## అక్రిడేషన్లు మరో 3నెలలు పొడిగింపు

హైదరాబాద్ : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు సమాచారశాఖ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగియనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. 2లో



## ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

సీనియర్ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు

### సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్‌రెడ్డి

ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.

హైదరాబాద్ : టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. మిగతా 2లో



## పార్లమెంట్ క్యాంటీన్‌లో అరకు కాఫీస్టాల్

### ప్రారంభించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

### హాజరైన మంత్రి పీయూష్ గోయల్ జూవల్ ఓరం

న్యూఢిల్లీ : ఇకపై పార్లమెంట్‌లో ఎంపీలంతా అరకు కాఫీని రుచిచూసేలా స్టాల్‌ను ప్రారంబించారు. ఇందుకోసం సోమవారం క్యాంటీన్ సంగం-1లో అరకు కాఫీ స్టాల్‌ను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు.. కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువల్ ఓరం, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితోపాటు కూటమి ఎంపీలంతా అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అవకాశం ఇవ్వడంతో... పార్లమెంట్ ఆవరణలో అరకు కాఫీ స్టాల్ అందుబాటులోకి వచ్చింది. మిగతా 2లో

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

### నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు

### త్వరలోనే భూముల విలువ పెంపు


### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు.



హైదరాబాద్ : సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ- సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు

## ఎంపిలకు భారీగా పెరిగిన వేతనాలు



### కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం

### ఎంపిల పెన్షన్ కూడా భారీగా పెంపు

న్యూఢిల్లీ : పార్లమెంటు సభ్యుల వేతనాలను భారీగా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే రోజువారీ భత్యాలను, ఎంపిల పెన్షన్లు కూడా భారీగానే పెంచారు. ఈ మేరకు నోటిపికేసన్ విడుదలయ్యింది. ఇప్పటికే ఎంపిల జీతభత్యాలపై విమర్శలు వస్తున్నా మరోమారు 2లో

## బోగీలో ఒంటరి యువతిపై అత్యాచారానికి యత్నం




### తప్పించుకునే క్రమంలో రైలునుంచి దూకిన యువతి

హైదరాబాద్ : ఎంఎంటిఎస్ రైలులో ఓ యువతిపై కామాంధుడు అత్యాచారం చేయడానికి ప్రయత్నించడంతో ఆమె రైలులో నుంచి బయటకు దూకడంతో తీవ్రంగా గాయపడింది.



## ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

### జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

**భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు.**

న్యూఢిల్లీ : విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ విసిలను ఆర్ఎస్ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. 2లో




## నేటినుంచి కలెక్టర్ల సదస్సు

### ప్రభుత్వం పథకాలు...వివిధ అంశాలపై చర్చ

### ప్రారంభ ఉపన్యాసం చేయనున్న సిఎం చంద్రబాబు

అమరావతి :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరవేసేందుకు మరింత పకడ్బందీగా ముందుకు తీసుకుని వెళ్లాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలో రెండురోజుల పాటు అమరావతిలో కలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల సదస్సు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం భావించింది.. దీనిలో భాగంగా ఇప్పటికే కుటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక రెండు సార్లు కలెక్టర్ల సదస్సు నిర్వహించిన ప్రభుత్వం.. రెండు రోజులు పాటు మరోసారి సదస్సు నిర్వహిస్తోంది.. వచ్చే ఏడాది నాటికి 15 శాతం వృద్ధి సాధనే లక్ష్యంగా మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటుకలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ఇందులో వివిధ పథకాల అమలు, శాంతిభద్రతలు, వేసవి తాగునీటి సమస్య మొదలు అనేక అంశాలను చర్చించనున్నారు. సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ సదస్సు జరగనుంది.. గతానికి భిన్నంగా కలెక్టర్ల సదస్సు నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశు గ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. పి.ఫోర్ కార్యక్రమంపై ప్రత్యేక చర్చ జరగనుంది.. రాష్ట్రంలో రాబోయే ఆరు నెలల్లో తీసుకోవాల్సిన చర్యలు.. పాలనలో మార్పులు.. పీ 4 సంక్షేమ పథకాలు ప్రధాన అజెండాగా రెండు రోజుల పాటు- కలెక్టర్ల సమావేశం జరగనుంది. పీఎం సూర్య ఘర్ పేరుతో ప్రతి నియోజకవర్గంలో 10 వేల ఇళ్లపై రూఫ్ టాఫ్ లు ఏర్పాటు- చేయడంపై కూడా ప్రభుత్వం ఈ సదస్సులో ఫోకస్ పెట్టింది.. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కార్యాచరణ పై నివేదికలు సిద్ధం అయ్యాయి. 15 శాతం వృద్ధే లక్ష్యంగా రానున్న ఏడాది కాలానికి రాష్ట్రంలోని 26 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలను రెండు రోజుల పాటు- అమరావతిలో జరిగే కలెక్టర్ల సమావేశంలో ఆవిష్కరించనున్నారు.. రెండు రోజుల ఈ సమావేశంలో



# ఆధార్ అడ్రస్ మారితే అన్నింట్లోనూ మార్పు

చిరునామా దానంతట అదే మారేలా డిజిలాకర్‌ను సులభతరం చేసేందుకు యుఐడిఎఐ యత్నిస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల సహకారంతో దీన్ని సాకారం చేయనుంది. ఆధార్ కార్డులో చిరునామా మారితే డిజిలాకర్‌లో స్టోర్ అయిన డ్రైవింగ్ లైసెన్స్‌లోనూ చిరునామా మారేలా ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖతో చర్చలు ఆరంభించింది. ఆదాయ పన్ను శాఖ సహకారంతో పాన్ కార్డులోనూ ఇలాంటి మార్పులకు వీలు కల్పించటంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆధార్‌కార్డులో చిరునామా మారితే మిగతా పత్రాల్లో వివరాలను విడివిడిగా అప్‌డేట్ చేసుకోవాల్సి వస్తోంది. ఉదాహరణకు- డ్రైవింగ్ లైసెన్స్‌లో చిరునామాను మార్చుకోవాలంటే కేంద్రీకృత పోర్టల్‌లో విడిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తును నింపి, రవాణా శాఖ కార్యాలయ అధికారులకు సమర్పించాల్సి వుంటుంది. అయితే ఈ కొత్త విధానం అందుబాటులోకి వస్తే ఇటువంటి ఇబ్బందులు వుండవని యుఐడిఎఐ వెల్లడిస్తోంది. దీంతో అన్ని పత్రాల్లోనూ మార్చేందుకు వేర్వేరు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది.

# పార్లమెంట్ క్యాంటీన్‌లో అరకు కాఫీస్టాల్

2 కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వడంతో సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద ఈ స్టాల్స్ ఏర్పాటు చేశారు.. దీనికి సంబంధించి సోమరవారం నుంచి కాఫీ స్టాల్స్ అందుబాటులోకి వచ్చాయి.. కాఫీ స్టాల్స్ ప్రారంభం కోసం రెండ్రోజుల ముందే గిరిజన కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. ఏపీ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కూడా అక్కడే ఉన్నారు. అరకు కాఫీకి ఈ స్థాయి గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏపీ గిరిజనుల కష్టాన్ని ప్రపంచం గుర్తించబోతున్నందుకు గర్వంగా కూడా ఉందని తెలిపారు. గిరిజనలుకు ఉపాధి కల్పించి, వారి కాఫీని ప్రమోట్ చేయడానికి చంద్రబాబు నిర్ణయం మేరకు ఇక్కడ కాఫీ స్టాల్ ఏర్పాటు చేశామని మంత్రి రమ్మోమన్ నాయుడు తెలిపారు. ఈ కాఫీ రుచి చాలా బాగుందని కేంద్రమంత్రి కిరణ్ రిజు తెలిపారు. మంత్రి పీయూష్ గోయల్ కూడా అరకు కాఫీని అభినందించారు. మనమంతా ఈ కాఫీని ప్రమోట్ చేయాలన్నారు. అరకు కాఫీ కోసం చంద్రబాబు ఇప్పటికే ఎక్కడికి వెళ్లినా ప్రమోట్ చేస్తున్నారు.

# ఎంపిలకు భారీగా పెరిగిన వేతనాలు

జీతాలను పెంచడం విశేషం. ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది.అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లను కూడా కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్లమెంటు- సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకని ఈ పెంపును వర్తింప చేశారు. దీంతో ఖజానాపై భారీగానే భారం పడనుంది.

## ఆర్‌ఎస్‌ఎస్ నీడలో దేశీయ విద్య

దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్‌ఎస్‌ఎస్‌కు అప్పగిండచం బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.

# ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి

## ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా

## అసెంబ్లీలో గళమెత్తిన అక్బరుద్దీన్

హైదరాబాద్ : ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి..ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా అంటూ అసెంబ్లీలో అక్బద్దీన్ గళమెత్తారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న వేళ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సభలో తన ప్రత్యేక శైలిలో వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాలు ఇచ్చే హామీలు, అవి అమలయ్యే విధానం, ప్రజలకు అందే ప్రయోజనాలను ఉద్దేశించి ఆయన నేరుగా ప్రభుత్వ తీరును ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో ప్రసంగిస్తున్న అక్బరుద్దీన్ ఓవైసీ, హైదరాబాద్‌లో ఉన్న ఇద్దరు ఫేకులు గురించి ఒక కథను వినిపించారు. ఈ కథ ప్రభుత్వాలు చేసే వాగ్దానాలను నమ్మే పరిస్థితి ఎంత అసాధారణంగా మారిందో చెప్పారు. ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తుంటాయి. అయితే, ఆ హామీలను నెరవేర్చడానికి అవసరమైన నిధులు లేవు. 'ఇది చేస్తాం, అది ఇస్తాం' అంటూ ప్రజలను విశ్వసింపజేసేలా హామీలు ఇస్తూ, ఆర్థిక భారం పెంచుకుంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోతోందని ఆయన అన్నారు. కేవలం ప్రచార హామీలతో కాకుండా, నిజంగా అమలు చేయగలిగే విధంగా హామీలు ఇచ్చి, ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేను ఎవరినీ లక్ష్యంగా వ్యాఖ్యలు చేయడం లేదు, కానీ మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చాలా హామీలు ఇచ్చినా, ప్రయోజనం పొందే స్థాయిలో ప్రజలకు అందడం లేదు. ఈ వ్యాఖ్యల ద్వారా, ప్రభుత్వ విధానాలను పునఃసమీక్షించి, అసలు లబ్దిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు పరిశీలనాత్మకంగా, ప్రజలకు నిజమైన ప్రయోజనం కలిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# ఎస్‌ఆర్‌నగర్‌లో భారీపేలుడు

## క్రిసెంట్‌కేఫ్ అండ్ బేకర్స్‌లో పేలిన సిలిండర్

## ఐదుగురికి గాయాలు

హైదరాబాద్ : ఎస్ఆర్‌నగర్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి చుట్టుపక్కల ఉన్న వారు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. సోమవారం ఉదయం క్రిసెంట్ కేఫ్ అండ్ బేకర్స్‌లో సిలిండర్ భారీ శబ్ధంతో పేలింది. పేలుడు ధాటికి షాప్‌లోని సామాగ్రి పూర్తిగా ఛిద్రమవ్వగా, ఐదుగురికి గాయాలయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే ప్రమాద సమయంలో కేఫ్‌లో కస్టమర్లు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయక చర్యలు

రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

# నేటినుంచి కలెక్టర్ల సదస్సు

మొదటి రోజు 9,రెండో రోజు 17 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తారు.. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రజెం-టెషన్ ఇవ్వనున్నారు.. ప్రతి జిల్లాకు 20 నిమిషాలు కేటాయించారు.. ఇందులో 10 నిమిషాలు కార్యాచరణ ప్రెజెంటేషన్, ఐదు నిమిషాలు సమస్యల వివరణ, ఇంకో ఐదు నిమిషాలు వాటిపై చర్చించనున్నారు.. తమ జిల్లాల్లో వివిధ సమస్యలను కలెక్టర్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురానున్నారు. మొదటి రోజు భూముల వ్యవహారాలు, భూ సర్వేపై సీపీఎల్ఏ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. ఇప్పటికే రాష్ట్రంలో గత 5ఏళ్ల అనేక అక్రమాలు జరిగాయని భావించిన ప్రభుత్వం.. భూ అక్రమాలు చోటు-చేసుకున్న జిల్లాలలో జిల్లా ఇంచార్జ్ మంత్రులు నుండి నివేదికలను గత సమావేశంలో కోరారు.. ఈ సమావేశంలో వాటిపైన చర్చిం చనున్నారు.. వీటితో పాటు- నగర వనాలు, పచ్చదనం, ఎకో టూరిజంవంటి అంశాలపై అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. సంక్షేమ పథకాల అమలుపై ఆయా శాఖల కార్యదర్శుల ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. పీ4 కార్యక్రమంపై ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి వివరించనున్నారు.. ఇక, వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. మరోవైపు, సీఎం చంద్రబాబు కీలకంగా భావిస్తున్న పీఎం. సూర్య ఘర్ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో పది వేల రూఫ్-టాప్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటు- ప్రణాళిక పై ఇంధన శాఖను కూడా నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికే విజయానంద్ ప్రజెంటేషణ్ ఇవ్వనున్నారు. తన తొమ్మిది నెలల పరిపాలన తీరుతెన్నులపై ప్రజాభిప్రాయాన్ని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి వివరించనున్నారు. రెండో రోజు సాయంత్రం 5 గంటల తరువాత గంట సేపు శాంతిభద్రతల పై చర్చించనున్నారు. సీఎం ముగింపు ఉపన్యాసం చేయనున్నారు.. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెడుతోంది.. గంజాయి.. మాదక ద్రవ్యాలు.. డ్రగ్స్ ఇలాంటి వాటి విషయంలో సీరియస్ యాక్షన్ ఉండాలని ఎస్పీలకి సీఎం దిశా నిర్దేశర చేయనున్నారు...

# హైదరాబాద్ నగరాభివృద్ధిపై శ్రద్ధ లేని ప్రభుత్వం

## బడ్జెట్ కేటాయింపులు ఘనం..నిధుల విడుదలలో నిర్లక్ష్యం

## బడ్జెట్ పద్దులపై చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద

హైదరాబాద్ : హైదరాబాద్ మహానగర అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా జరిగినప్పటికీ..నిధులు విడుదల చేయడంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో సోమవారం పద్దులపై జరిగిన చర్చలో హైదరాబాద్ నగరాభివృద్ధిపై, నిధుల విడుదలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కేపీ వివేకానంద మాట్లాడుతూ.. గతంలో హైదరాబాద్ నగరానికి ప్రతి సంవత్సరం రూ.10 వేల కోట్లు- కేటాయిస్తామని గతంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. జీహెచ్ఎంసీకి రూ.2654 కోట్లు- కేటాయించి రూ.1200 కోట్లను మాత్రమే విడుదల చేశారని తెలిపారు. హెచ్ఎండీఏకు రూ.2,500 కోట్లు కేటాయించి పైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు. జలమండలికి రూ.3385 కోట్లు కేటాయిస్తే.. రుణాలకే రూ.800 కోట్లు- ఇచ్చారని, ఇప్పటికే ప్రతిపాదించిన మెట్రో రూట్లను రద్దు చేశారని అన్నారు. మెట్రోకు రూ.1100 కోట్లు-కేటాయిస్తే.. రూ.300 కోట్లు- మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. మూసీ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు- కేటాయిస్తే .. కేవలం రూ.80 కోట్లు మాత్రమే ఇచ్చారని చెప్పారు. ఫోర్త్ సిటీ-, ఫ్యూచర్ సిటీ- పేరుతో హంగామా చేస్తున్నారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీకి రూ.7582 కోట్లు- అడిగితే..రూ.3100 కోట్లే కేటాయించారని సభలో లేవనెత్తారు. ఈ విధంగా గతేడాది కేటాయించిన నిధుల్లో కేవలం 25 శాతమే విడుదల చేయడంపై నగరాభివృద్ధిపై ప్రభుత్వ చిత్తశుద్ధి కనిపిస్తుందని విమర్శించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ కార్మికుల వేతనాలు 18 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మిక పక్షపాతిగా కేసీఆర్ ఎంతో దాతృత్వంతో నాడు పారిశుద్ధ కార్మికుల జీతాలను 7 వేల నుంచి 12 వేలకు పెంచారని కేపీ వివేకానంద తెలిపారు. 2023 ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 18 వేల రూపాయలు ఇస్తామని కార్మికులకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ కార్మికుల జీతాలను 18 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. రోడ్లను యంత్రాల ద్వారా ఊడ్చేందుకు రాంకీ సంస్థకు పనులను అప్పజెప్పినా, అది ఆచరణలో సాధ్యం కాలేదని అన్నారు. ప్రస్తుతం రోడ్లను కార్మికులే ఊడుస్తున్నా బిల్లులు మాత్రం రాంకీకి చెల్లిస్తున్నారని సభ దృష్టికి తీసుకెళ్లారు.

# వడగళ్ల రైతులను ఆదుకోవాలి

## నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

## మక్క కంకులు, మామిడి పిందెలతో బిజెపి ఆందోళన

హైదరాబాద్ : అసెంబ్లీకి బిజెపి సభ్యులు మక్క, జొన్న కంకులతో ర్యాలీగా వచ్చారు. రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాలవర్షాలతో నష్టపోయని రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు భారీగా పంట నష్టం వాటిల్లిందని, రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వడగండ్లు ,ఈదురు గాలుల కారణంగా వరి, మామిడి, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాల, వడగండ్ల కారణంగా కరీంనగర్, నిజామాబాద్ నష్టం వాట్టిందని ఆరోపించారు. అయితే వరి, మక్క కంకులతో రావడాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బిజెపి సభ్యులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ముఖ్యంగా వరి, మక్కజొన్న పంటలు నేలకొరిగాయి. పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షాలు అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. ఇటీవల కురిసిన వడగండ్ల వానతో పంటలు దెబ్బ తిన్నాయి. వారం, పది రోజుల్లో కోతకొచ్చే పైర్లు నేలవాలాయి. మక్కజొన్నతో పాటు మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. సాగునీటి కష్టాలను అధిగమించి పంటలను కాపాడుకున్న రైతులను అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బ కొట్టాయి. చేతికొచ్చిన పంట ఎటూ కాకుండా పోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు...వడగండ్లు, ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరిత్యం రైతన్నలకు గుండెకోతను మిగిల్చింది. గత రెండు రోజులుగా ఈదురుగాలులు, అకాల వర్షాలు, వడగళ్ల వానలకు అనేక జిల్లాల్లో విపరీతంగా పంట నష్టం వాటిల్లింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈదురుగాలులకు విద్యుత్ లైన్లు నేతలకొరిగాయి. మరికొద్ది రోజుల్లో కోతలకు వచ్చే వరిపంట దెబ్బతింది. మామిడి పిందెలు,కాయలు నేలరాలాయి. మొక్కజొన్న, కర్బూజ పంటలకు నష్టం వాటిల్లినట్లు-తెలిపారు. జిల్లాల్లో పంటలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న రైతులకు అకాల వర్షాలకు కనీటిపర్యంతం అవుతున్నారు. జరిగిన పంటనష్టాన్ని అంచనా వేసేందుకు వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్ యంత్రంగం రంగంలోకి దిగింది. ప్రధానంగా మామిడి, వరి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లుగా గుర్తించారు.

# అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

## సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ : అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఒకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. దీనికి మందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ-ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటు-ంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

# విరిగిపడ్డ స్టీరింగ్ రాడ్

సిద్ధిపేట : జిల్లాలో పెద్ద ప్రమాదం తప్పింది. బస్సు స్టీరింగ్ రాడ్డు విరగడంతో పంటపొలాల్లోకి దూసుకెళ్లింది ఆర్టీసీ బస్సు. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని ముత్తన్నపేట స్టేజి సమీపంలో బస్సు స్టీరింగి విరిగింది. సరిగ్గా కల్వర్టు వద్దకు వచ్చే సరికి స్టీరింగ్ రాడ్డు విరిగి పల్లెవెలుగు బస్ పంట పొలంలోకి దూసుకెళ్లింది. దీంతో ప్రయాణికులు భయాందోళనతో కేకలు వేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల

అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

# అక్రిడేషన్లు మరో 3నెలలు పొడిగింపు

అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి. ఇప్పటికే అక్రిడేషన్ల పరిమితి, విధివిధానాలపై ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ నివేదిక సమర్పించారు.

# ఎల్‌ఆర్‌ఎస్ గడువు పొడిగించేది లేదు

గుర్తైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు.



కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. రూరల్ ఏరియాకు సంబందించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ- ఇవ్వలేదని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు. తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదని చెప్పారు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎమ్మెల్యేతో కూడా విభేదాలు లేవని వివరణ ఇచ్చారు.

# బోగీలో ఒంటరి యువతిపై అత్యాచారానికి యత్నం

ఈ సంఘటన మేడ్చల్ జిల్లా అల్వాల్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అనంతపురం జిల్లాకు చెందిన ఓ యువతి(23) మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. గత కొన్ని రోజుల నుంచి సెల్‌ఫోన్ పని చేయకపోవడంతో మరమ్మతు కోసం సికింద్రాబాద్‌కు వచ్చింది. సెల్‌ఫోన్ మరమ్మతు చేసుకొని సికింద్రాబాద్‌లో ఎంఎంటిఎస్‌లో మేడ్చల్‌కు బయలుదేరింది. మహిళల కోచ్‌లో ఆమె ఎక్కింది. బోగీలో ఉన్న ఇద్దరు మహిళలు అల్వాల్ దిగిపోవడంతో యువతి ఒంటరిగా ఉంది. ఇదు అదునుగా భావించిన ఓ యువకుడు ఆమెపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. అతడి నుంచి తప్పించుకొనేందుకు ఆమె రైలు నుంచి కిందకు దూకింది. కొంపల్లి శివారులో రైల్వే బ్రిడ్జి సమీపంలో ఆమె త్రీవంగా గాయపడడం గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ

## మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై చర్చ

## సిఎం రేవంత్, భట్టి తదితరుల రాక

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు దిల్లీలోని ఇందిరాభవన్‌లో ఆ పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. దిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, కేబినెట్ విస్తరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించించినట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాల పైనా ఏఐసీసీ అధిష్ఠానంలోని పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు చేసినవి, పెండింగ్‌లో ఉన్నవాటిపై ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుసతోంది. కాగం÷-రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తోందని వివరించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పందేరంపై ఢిల్లీ పెద్దలకు వివరించినట్లు తెలుస్తోంది. ఏడాదికి పైగా ఈ అంశం పెండింగ్‌లో ఉంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే మీనాక్షి నటరాజన్ రాష్ట్ర వ్యవహారాలను ఆకళింపుచేసుకుని పెద్దలకు నివేదిక అందించారని అంటున్నారు.

# ఆమె జీవితం గిరిజనులకే అంకితం





**(డాక్టర్ పరికిపండ్ల శ్రీదేవి జీవిత విశేషాలపై ద క్రైమ్ న్యూస్ ప్రత్యేక కథనం)**

చికెన్ బిర్యానీ తింటూ ఏసీ గదుల్లో కూర్చుండి కాలే కడుపుల గురించి ఆకలి కేకల గురించి కవిత్వం రాయమంటే ఎలా?ఒక్క అక్షరం కూడా కదలడం లేదు అన్నాడు వెనుకటికి ఓ మహానుభావుడు. పేదల జీవితాలను ఆకలి కడుపులను అర్థం చేసుకోవాలంటే అనుభవించాలి అన్నది అతడి ఉద్దేశం.

అందుకే కటిక పేదరికం అనుభవించిన ఆ కుటుంబంలోని ప్రతి ఒక్కరికి ఆకలి విలువ తెలుసు, పేదరికం చీకటి కోణాలూ తెలుసు. విద్య అనే నిచ్చెనను ఎగబాకుతూ అంచలంచలుగా ఎదిగి నేడు మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఆఫీసర్ కు తోబుట్టువు డాక్టర్ పరికిపండ్ల శ్రీదేవి.

తన జీవితాన్ని గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు,అభివృద్ధికి త్యాగం చేస్తున్నారు. అన్నకు తగ్గ చెల్లెలుగా నిరూపించుకుంటున్నారు. పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ కి చెందిన డాక్టర్ పరికిపండ్ల శ్రీదేవికి ఐదుగురు అన్నలు. తన విద్యాభ్యాసం అంతా కూడా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలోనే పూర్తి చేశారు .పోస్టుగ్రాడ్యుయేషన్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేసారు. పి.హెచ్.డి మరియు పోస్ట్ డాక్టోరల్ ఫెలో గా యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్ లో పరిశోధనలు చేసారు. డాక్టర్ పరికిపండ్ల శ్రీదేవి ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ లోని విజయనగరం లో ఏర్పాటు చేయబడిన కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో బయోటెక్నాలజీ విభాగంలో సహాయక అధ్యాపకురాలిగా మరియు విభాగాధిపతిగా పనిచేస్తున్నారు. గతం లో ఆమె మధ్య ప్రదేశ్ లోని అమరకంటక్ లో గల ఇందిరాగాంధీ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం నందు సహాయ ఆచార్యులు( అసిస్టెంట్ ప్రొఫెసర్ )గా పనిచేసారు. మధ్యప్రదేశ్ లోని అనుప్పుర్ అను జిల్లాలోని గిరిజనులు వివిధ రకాల జన్యు సంబంధమైన వ్యాధులతో బాధ పడడం చూసి ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ వారి ఆర్థిక సహకారంతో సికిల్ సెల్ వ్యాధి మరియు గర్భాశయ కాన్సర్ వ్యాధుల మీద గిరిజనుల మీద పరిశోధనలు చేసారు. అదే స్ఫూర్తి తో ఆంధ్ర ప్రదేశ్ లోని ఏజెన్సీ ప్రాంతం అయిన విశాఖపట్నం జిల్లాలోని అరకు పరిసర ప్రాంతాలలో జన్యు సంబంధిత వ్యాధి అయిన సికిల్ సెల్ వ్యాధి మీద గిరిజనులలో పరిశోధన కొనసాగిస్తున్నారు. మన భారత దేశంలో ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, అస్సామ్, గుజరాత్ లలో ఉన్న గిరిజనులలో సికిల్ సెల్ వ్యాధి ఎక్కువగా వ్యాపించి ఉంది.

### అసలు ఏమిటి ఈ సికిల్ సెల్

ఇది ఒక అరుదైన జన్యు సంబంధిత వ్యాధి కావున తరతరాలుగా గిరిజనులలో సంక్రమిస్తూ ఉంది. ఈ వ్యాధి వలన 120 రోజులు జీవించాల్సిన ఎర్రరక్త కణాలు కేవలం 20 నుండి 30 రోజుల వరకే జీవిస్తాయి . ఇందువలన రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు చాలా తక్కువ శాతానికి పడిపోయి రోగులు తీవ్రమైన రక్త హీనతతో బాధపడుతూ నొప్పులకు గురిఅవుతారు. విపరీతమైన నొప్పులు, దీర్ఘకాలిక కాలేయ వ్యాధులకు గురిఅవడం, ఎక్కువ దూరం నడవలేకపోవడం, పనిచేయలేకపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడడం వంటి లక్షణాలతో రోగులు ఇబ్బంది పడుతూ ఉంటారు . నిరక్షరాస్యులైన గిరిజనులకు ఈ వ్యాధి పట్ల అవగాహన లేకపోవడం, దీని గురించి ఏమాత్రం అవగాహన లేని గిరిజనులు తమకేదో అయిందని చెట్ల పసర్ల మీద నాటు వైద్యం మీద ఆధారపడి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.డాక్టర్ శ్రీదేవి ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ వారి ఆర్థిక సహకారంతో భారత దేశంలోని గిరిజన జనాభాలో సికిల్ సెల్ వ్యాధికి సంబందించిన "కళంకం , ఆర్థిక నష్టం మరియు నాణ్యమైన జీవనం" అనే అంశాల మీద పరిశోధన కొనసాగిస్తున్నారు. ఈ పరిశోధనలో భాగంగా వ్యాధి గ్రస్తులు ఏ విధంగా వ్యాధితో బాధపడుతున్నారు, వైద్యుల వద్దకు వెళ్తున్నారా, ఈ వ్యాధికి వాడే హైడ్రోక్సీయూరియా టాబ్లెట్ లను ప్రతి రోజు వేసుకుంటున్నారా ,వైద్యుల సూచన మేరకు రక్త మార్పిడి చేయించుకుంటున్నారా మరియు వ్యాధిగ్రస్తులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పి, వాళ్ళ జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా కృషి చేస్తున్నారు. అరకు సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు రక్త మార్పిడి కోసం పాడేరు , విశాఖపట్నం వంటి దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంది. ఈ సమస్యను గుర్తించి డాక్టర్ పరికిపండ్ల శ్రీదేవి అరకులో రక్త మార్పిడి కేంద్రము ఏర్పాటు చేయడానికి మరియు ప్రత్యేకంగా అరకు హాస్పిటల్ లో సికిల్ సెల్ విభాగం ఏర్పాటు చేయాలనీ ఆంధ్ర ప్రదేశ్ వైద్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ గారి దృష్టికి తీసుకు వెళ్లి ఆ సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. ఈ పరిశోధన ద్వారా అరకు ప్రాంతంలోని సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు ఈ వ్యాధి గురించి తెలుసుకుంటూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకుంటున్నారు.

డాక్టర్ శ్రీదేవి చేస్తున్న పరిశోధనలు తమకెంతో మేలు చేస్తున్నాయి అని పేషెంట్స్ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం జరపడం ,ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ కి చెందిన సీనియర్ సైంటిస్ట్స్ లతో అవగాహన సదస్సులు నిర్వహించడం తమకెంతో ప్రయోజనాన్ని చేకూర్చింది అని వ్యాధిగ్రస్తులు తెలియజేసారు. డాక్టర్ శ్రీదేవి మధ్యప్రదేశ్ లోని గిరిజనులోని వ్యాధుల మీద చేసిన



పరిశోధనలు పలు అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి . శ్రీదేవి ఇంకా ఇతర జాతీయ ప్రాజెక్టులలో పనిచేసారు .ముఖ్యంగా కోవిడ్ లో గిరిజనులకు వ్యాక్సినేషన్ అందించే జాతీయ ప్రాజెక్టు లో తనదైన పాత్ర వహించారు. ప్రస్తుతం నేషనల్ అలయన్స్ ఫర్ సికిల్ సెల్ ఆర్గనైజషన్ సలహామండలి సభ్యులుగా కొనసాగుతున్నారు.

పేదరికం అనుభవించిన వ్యక్తిగా...

తన చదువు,పొందిన విజ్ఞానం నేడు గిరిజనుల బతుకులను కొంతమేర మార్చడానికి ఉపయోగపడుతున్నందుకు తాను ఎంతో గర్వపడుతున్నానని , ఉద్యోగరీత్యా గిరిజన గూడాల్లో, కనీస రవాణా సౌకర్యాలు కూడా లేని కొండ కోనల్లో తిరుగుతూ అక్కడి ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పడుతున్న కష్టాలు చాలా ఆనందాన్ని ఇస్తున్నాయని ద క్రైమ్ న్యూస్ కు తెలిపారు.

## మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకు

### ఎంఎంటీఎస్ ఘటన అత్యంత బాధాకరం : హరీశ్‌రావు

హైదరాబాద్ : మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట మహిళలపై దాడులు, అత్యాచారాలు జరగటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఎంఎంటీఎస్ రైలు యువతిపై అత్యాచారయత్నం జరగటం, యువతి రైలు నుంచి దూకడం అత్యంత విచారించతగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానిలో ఇలాంటి దారుణాలు జరుగుతుంటే, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నట్లు? అని ప్రశ్నించారు. ఆ కీచకుడి నుండి తనను తాను కాపాడుకోవడం కోసం రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ ఆడబిడ్డ దీన స్థితికి ఎవరు బాధ్యులు? ఇందిరమ్మ రాజ్యంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటన్నారు. గతేడాదితో పోలిస్తే, ఈ ఏడాదిలో అత్యాచారం కేసులు 29 శాతం పెరుగుదలతో 2945 కేసులు నమోదైనట్లు సాక్షాత్తు డీజీపీ ప్రకటించారని గుర్తుచేశారు. అంటే సగటున ప్రతి నెలా 250 అత్యాచార కేసులు నమోదవుతున్న దారుణమైన పరిస్థితి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రతీ రోజూ రాష్ట్రంలో మహిళలు అత్యాచారాలు, హత్య, వేధింపులకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకు చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో దారుణంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతలు పడిపోవడానికి మీ చేతగాని పాలనే కారణమని ఆరోపించారు. ఇప్పటికైనా మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు.

## రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

### ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు

హైదరాబాద్ : మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్‌ల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## శ్రవణ్ రావుకు సుప్రీంలో ఊరట

### అరెస్ట్ చేయొద్దంటూ ఉత్తర్వులు

### విచారణకు హాజరు కావాలని ఆదేశం

న్యూఢిల్లీ ): ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావుకు ఊరట లభించింది. విదేశాల నుంచి భారత్ వచ్చేందుకు ఆయనను అరెస్ట్ చేయకుండా సుప్రీం కోర్టు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సుప్రీం నుంచి ఊరట లభించడంతో ఈవారం చివర్లో శ్రవణ్ రావు హైదరాబాద్ రానున్నారు. అయితే పోలీసుల విచారణకు హాజరుకావాలని, విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించింది. శ్రవణ్ రావు 48 గంటల్లో శ్రవణ్ రావు ఇండియాకు వస్తారని సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు కోర్టుకు తెలిపారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌పై సోమవారం సుప్రీంలో విచారణకు రాగా, శ్రవణ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. ఈ క్రమంలో శ్రవణ్‌కు సుప్రీం స్వల్ప ఊరట కల్పిస్తూ.. శ్రవణ్‌పై కఠిన చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశాలు ఇచ్చింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని శ్రవణ్‌కు సుప్రీం ఆదేశించారు. కచ్చితంగా విచారణకు హాజరుకావాల్సిందే అని స్పష్టం చేసింది. విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్‌కు వచ్చేందుకు శ్రవణ్‌ను అరెస్ట్ చేయకుండా సుప్రీం మధ్యంతర రక్షణ కల్పించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్యూరోకాట్‌లో హైకోర్టు న్యాయమూర్తుల అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్ రావు నిందితుడిగా ఉన్నారు. తెలంగాణ హైకోర్టులో ముందుస్తు బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. అందుకు ధర్మాసనం నిరాకరించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టును శ్రవణ్ రావు ఆశ్రయించారు. దీంతో జస్టిస్ బి.వి నాగరత్నతో కూడిన ధర్మాసనం ముందు పిటిషన్ విచారణకు వచ్చింది. శ్రవణ్‌ను అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇక 48 గంటల్లోనూ శ్రవణ్ అమెరికా నుంచి భారత్‌కు చేరుకుంటారనే విషయాన్ని కూడా కోర్టుకు తెలియజేశారు. పోలీసులు ఏమైనా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారాని కోర్టు ప్రశ్నించగా.. అలాంటిదేమీ లేదని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు.

## కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

### మూల్యాంకనంలో నాణ్యత లేదని పిటిషన్

### పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్ : గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్-3 ఫలితాలను కూడా విడుదల చేసింది. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్-3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈనెల 14న గ్రూప్-3 ఫలితాలను టీ-జీపీఎస్సీ విడుదల చేసింది.

## పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

### పరీక్షా కేంద్రం చీఫ్ గోపాల్, డిపార్ట్‌మెంట్ అధికారి సస్పెండ్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యార్థిని కూడా డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఓ బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నారు. పరీక్ష జరుగుతున్న గది వద్దకు బాలుడు గోడ దూకి వచ్చినట్లు తెలుస్తుంది. అనంతరం విద్యార్థి పరీక్ష రాస్తుండగా కిటికీలో నుంచి ప్రశ్నపత్రం ఫొటో తీసి, అనంతరం ఈ ప్రశ్నపత్రం కాపీని ఆ బాలుడు జిరాక్స్ కేంద్రంలో ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల నుంచి 5 సెల్‌ఫోన్లు, జిరాక్స్ యంత్రం, కంప్యూటర్ స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తన ప్రమేయం లేకపోయినా డిబార్ చేశారని బాధిత విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు పరీక్షలు రాసే అవకాశం ఇవ్వాలని, తానేం తప్పుచేశానని లబోదిబోమని విలపిస్తున్నాడు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూరు, ది క్రైమ్ న్యూస్ : సూర్యాపేట జిల్లాలోని బీబీగూడెం శివారులో ఆదివారం సాయంత్ర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తొర్రూరు మండలం కాంటెయ్యపాలెంకు చెందిన గడ్డం రవీందర్ (34), ఆయన భార్య రేణుక (28), కుమార్తె రిషిత (8) ల మరణం గ్రామాన్ని విషాదంలో ముంచింది.. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అసెంబ్లీ సమావేశాల మధ్యలోనే నేరుగా కంటాయపాలెం గ్రామానికి చేరుకున్నారు. మృతుల పార్థివ దేహాలను సందర్శించి, వారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..లి ఒకే కుటుంబం ఇలా రోడ్డుప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం ఎంతో హృదయవిదారకమైన విషయం. వారి మరణం పట్ల నాకు ఎంతో బాధ కలిగింది. ఈ కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఏమి భర్తీ చేయలేం. వీరి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలబడతాం. బాధిత కుటుంబానికి తన ప్రఘాడసానుభూతిని తెలిపారు.. ఈ సందర్భంగా వారు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలిచి, గ్రామ ప్రజలకు రోడ్డుప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలన్న సూచనలు చేశారు. గ్రామస్థులు కూడా ఎమ్మెల్యే స్పందనను అభినందిస్తూ, ఈ దుర్ఘటనకు బాధ్యత వహించినవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంఘటన గ్రామం మొత్తాన్ని కలచివేసిన విషాద ఘటనగా మారింది. యశస్విని రెడ్డి ప్రత్యక్షంగా వచ్చి కుటుంబాన్ని పరామర్శించడంతో వారికి కొంత భరోసా లభించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు..

## తొర్రూరులో ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట ముచ్చట



తొర్రూరు, ది క్రైమ్ న్యూస్ : మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి తో తొర్రూరులో ఆప్యాయంగా ముచ్చటించారు. సోమవారం తొర్రూరు పట్టణంలో తన కార్యక్రమాలు ముగించుకున్న అనంతరం స్థానిక కార్యకర్తలతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే ని చూసిన ఎంపీ బలరాం నాయక్ , హైదరాబాద్ వెళ్తుండగా తన వాహనాన్ని ఆపి స్నేహపూర్వకంగా పలకరించారు.. యశస్విని బాగున్నారా? అని అడిగిన ఎంపీ, ఎమ్మెల్యే హాస్యంగా స్పందిస్తూ %-% "అన్న బాగున్నారా? ఎటు వెళ్తున్నారు?" అని ఆప్యాయంగా పలికారు. ఇరు నాయకుల మధ్య జరిగిన ఆ హృదయపూర్వక సంభాషణను అక్కడున్న కార్యకర్తలు ఆసక్తిగా తిలకించారు.. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ప్రశంసిస్తూ, మీరు అసెంబ్లీలో చక్కగా మాట్లాడుతున్నారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు ధైర్యంగా, సమర్థంగా సమాధానాలు ఇస్తున్నారు, అంటూ అభినందించారు.. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అన్న, మీకు కేంద్ర మంత్రిగా పనిచేసిన గొప్ప అనుభవం ఉంది. మీలాంటి సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు మాకు ఎంతగానో అవసరం. మీ నుంచి నేర్చుకునే ఉత్సాహం ఎప్పుడూ ఉంటుంది, అంటూ వినమ్రంగా తెలిపారు..వారి వెంట.. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, యువజన నాయకులు, తదితరులు, ఉన్నారు..

## కెసిఆర్‌పై అసత్య ఆరోపణలు

### బండి సంజయ్‌పై పోలీసులకు బిఆర్ఎస్ ఫిర్యాదు

హైదరాబాద్) : బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణమాజీ సీఎం కేసీఆర్ దొంగ నోట్లు ముద్రించి ఎన్నికల్లో పంచాడంటూ కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ మండిపడింది. ఈ మూరకు బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్‌తో పాటు పలువురు నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కిషోర్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్‌ను ఉద్దేశించి బీదర్‌లో దొంగ నోట్లు ప్రింటింగ్ చేసే మిషన్ ఉందంటూ చేసిన ఆరోపణలు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేలా ఉన్నాయన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. తాను కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న బండి సంజయ్ తీరు సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు డా. కుర్వ విజయ్ కుమార్, అశ్విన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ధరలపై నియంత్రణ ఏదీ !

ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. చౌకబియ్యం మాత్రం 45 ఏళ్ల తరవాత కూడా రూపాయికే లభిస్తున్నాయి. అందుకే తెల్ల రేషన్ కార్డుల కోసం జనం ఎగబడుతున్నారు. తమకు కార్డు రాలేదంటే తమకు రాలేదని దరఖాస్తులు చేస్తున్నారు. దీనికితోడు సన్నబియ్యం ఉగాది నుంచి సరఫరా చేస్తామని ప్రకటించారు. ఇంకేముందు అమ్ముకునే వారికి మరింత ఆదాయం దక్కగలదు. ఇప్పటికే రేషన్ బియ్యం మాఫియా పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నా ...ఎక్కడా దాడులు జరడం లేదు. ఇకపోతే నిత్యావసర ధరల్లో క్రమంగా మళ్లీ వంటనూనెల ధరలు పెగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్‌లో 30 నుంచి 50 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదన్న జ్ఞానాన్ని పొందడం లేదు. వారిచ్చే డబ్బులకు లొంగడంతో పాలన కూడా తమ ఇష్టానుసారంగా చేసుకుంటున్నారు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించడం లేదు. చట్టసభల్లో అవి చర్చకు రావడం లేదు. అన్ని పార్టీలు వ్యూహాత్మకంగా తమ ఎజెండా అంశాలపైనే చర్చిస్తున్నాయి. పార్లమెంట్ కావచ్చు, రాష్ట్రాల అసెంబ్లీలు కావచ్చు జరుగుతున్న తంతు ఇదే. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో ప్రజలు తమ దగ్గరికి వ్చేనేతలను అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక పోతున్నారో ప్రశ్నించాలి. అచ్ఛేదిన్ మాటలకే పరిమతం అయ్యింది. ధరలు తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. నిజానికి ధరలు తగ్గించడమెలా..ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకలు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకలు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగుతున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై, వారికి ఇస్తున్న టిఎ,డిఎలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు,ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలం నాటి ధరలను బేరీజు వేసుకుని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యవయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టీ ఛార్జీలు మోత మోగిస్తున్నాయి.

## ఎలక్ట్రిక్ వాహనాలకు భారీగా ప్రోత్సాహకాలు



### విద్యుత్ ఛార్జింగ్ సెంటర్ల ఏర్పాటుపై దృష్టి

న్యూఢిల్లీ : ప్రస్తుతం అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్నపెట్రోల్, డీజిల్ ధరలతో వాహనదారులకు మరింత భారంగా మారుతోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాల్సిన ఆగత్యం ఏర్పడింది. ఎలక్ట్రిక్ వాహనాల ఆవశ్యకత పెరిగింది. ముఖ్యంగా వాహనాల ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పలు వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో వాహనదారులు కూడా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. తయారీదారులను ప్రోత్సాహించాని కేంద్రం కూడా ఆలోచిస్తోంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలను గణనీయంగా తగ్గిస్తున్నాయి. ఇది అమల్లోకి వస్తే రానున్న రెండు మూడేళ్లలో ఈ తరహా వాహనాలకు గిరాకీ పెరగ గనుంది. కేంద్ర ప్రభుత్వం కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించి కేవలం ఎలక్ట్రిక్ వాహనాలనే నడపాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ భారీ ప్రణాళిక సైతం రచించింది. ఇప్పటికే చాలా మంది పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండటంతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. ముందుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటు లోకి రాగా, కార్లు కూడా వచ్చేస్తున్నాయి. ఇక రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ధరలు తగ్గనున్నాయని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అలాగే ఛార్జింగ్ స్టేషన్లు కూడా అధిక మొత్తంలో ఏర్పాటు అయ్యేందుకు అనుమతులు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు పెద్దగా లేవు. ధరల విషయంలో పలు డిస్కౌంట్లు, ఆఫర్లు చేస్తోంది ప్రభుత్వం. భారత్‌లో భారీ మొత్తంలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకువచ్చేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో వాహనాల ధరలు దిగి వస్తాయని మంత్రి తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వస్తుండటంతో ఛార్జింగ్ స్టేషన్లు కూడా భారీగా ఏర్పాటు కానున్నాయి. ఫేమ్ ఇండియా స్కీమ్ ఫేస్ 2 కింద 16 జాతీయ రహదారులు, 9 ఎక్స్‌ప్రెస్‌వేలపై 1576 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్‌లను మంజూరు చేసింది కేంద్ర మంత్రిత్వశాఖ. జాతీయ రహదారుల వెంట ఇరు వైపులా ప్రతి 25 కిలోమీటర్ల దూరంలో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కానుంది. అలాగే హేవీ డ్యూటీ వెహికిల్స్ కోసం జాతీయ రహదారులపై ప్రతి 100 కి.మీలకు ఇరు ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటిలో 266 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లను ఏపీలోని రహదారులపై, తెలంగాణలో 138 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గతంలోనే ప్రకటించింది. ఇందులో భాగంగా 25 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 68 నగరాలలో 2,877 ఛార్జింగ్ స్టేషన్‌లు మంజూరు చేసింది. ఇవి పక్కాగా అమలు చేస్తే ఇంధనల ధరలపై పెట్టుబడులు పెట్టాల్సిన ఆగత్యం ఉండదు. అలాగే ధరల భయం కూడా ఉండదు.

## కత్తులు నూరుతున్న పార్టీలు

### పరస్పర విమర్శలతో వేడెక్కిన తెలంగాణ

హైదరాబాద్ : తెలంగాణలో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దూకుడుగా తమ రాజకీయాలకు పదును పెడుతున్నాయి. ఎవరికి వారు పరస్పర విమర్శలతో వ్యూహ రచనలకు పూను కుంటున్నారు. ప్రత్యర్థులకు ఆలోచనలకు అందకుండా వ్యూహాలు రచించేస్తున్నారు. బిఆర్ఎస్ లక్ష్యంగా బిజెపి, కాంగ్రెస్ విమర్శలకు దిగుతున్నారు. గతంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనా పాపాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి పాలనాతీరుపై ప్రజల్లో చర్చ చేస్తున్నారు. ఆయన పట్ల ప్రజల్లో ఆరాధనా భావం పోయిందని, అసలు రంగు బయటపడుతోందని బిఆర్ఎస్, బిజెపలు విమర్శకు పదను పెడుతున్నాయి. ఆరు గ్యారెంటీలు మాయమయ్యాయని, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఎదురుదాడి చేస్తున్నాయి. ఏదైనా చేయగలడన్న నమ్మకం ఇప్పుడు కెసిఆర్‌పై బలపడిందని బిఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు పాలనా వైఫల్యాలను కూడా ఎండగడుతున్నది. మరోవైపు రానున్న రోజుల్లో కెసిఆర్ వ్యూహం ఎలా ఉంటుందో చెప్పడం కష్టం. ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో ఆ పార్టీకి గడ్డుపరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ లక్ష్యంగా కెటిఆర్ విమర్శలకు దిగుతున్నారు. డీలిమిటేషన్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. స్థానిక ఎన్నికల్లో గెలవడం ఈ మూడు పార్టీలకు అవసరం. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నారు. బీజేపీ నేతలు సైతం తమ సర్వే ఫలితాల్లో పార్టీ ఏ చోట బలహీనంగా ఉంది.. ప్రజలు దృష్టిని ఆకర్షించేందుకు వేయాల్సిన ఎత్తుగడలేంటని కసరత్తు మొదలెట్టారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా నిలిచింది. సిఎంగా బాధ్యతలు చేపట్టాక అందరినీ కలుపుకోని వెళ్తున్న రేవంత్ రెడ్డికి అంతర్గత సమస్యలు చికాకు పెడుతున్నాయి. కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం సడలుతోంది. అందుకు స్థానిక ఎన్నికల కోసం బిసి రిజర్వేషన్లు, కులగణన, వంటి అంశాలను అన్ని పార్టీలు బలంగా చటుతున్నాయి. ఎన్నికల నాటికి సిద్ధమయ్యేందుకు అన్ని పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి.

## ఎస్సారెస్పీ స్థిరీకరణతో పంటలకు భరోసా

### ఆ దిశగా చర్యలు అవసరమన్న ఎమ్మెల్యే

నిజామాబాద్ : శ్రీరాంసాగర్ స్థిరీకరణతో రైతులకు మేలు జరుగనుందని మాజీమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే




ప్రశాంత్ రెడ్డి తెలిపారు. దీంతో ఆయకట్టు పెరగడంతో పాటు అనుకున్న పంటలు వేసుకునే వెసలుబాటు రానుందన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు.గత ప్రభుత్వాలు ప్రాజెక్టులు నిర్మించక పోవడంతోనే రైతులు ఆత్మహత్య లు చేసుకున్నారని, ఆ పాపం వారిదేనన్నారు. ఆనాడు అక్రమంగా పులిచింతల, పోతిరెడ్డిపాడు లాంటి ప్రాజెక్టులను కట్టి ఆంధ్రాకు అక్రమంగా నీళ్లు తరలిస్తుంటే మీ పౌరుషం ఏమైందని నిలదీశారు. తెలంగాణ ప్రాజెక్టులను పండబెట్టి ఆంధ్ర ప్రాజెక్టులను కడుతున్నప్పుడు ఎక్కడ పోయింది ఈ ఆవేశం అని ప్రశ్నించారు. తెలంగాణలో పెట్టాల్సిన విద్యుత్ ప్రాజెక్టులను విజయవాడ, కడపల్లో పెడుతున్నప్పుడు ఎందుకు మూగబోయింది నిలదీశారు. పాలకులను ఆనాడే నిలదీసి ఉంటే ఇప్పటికే మన ప్రాజెక్టులు పూర్తయ్యేవన్నారు. అరవై ఏండ్లలో సాధించని ఎన్నో విజయాలు నాటి సిఎం కెసిఆర్ సాధించారన్నారు. చిల్లర రాజకీయ విమర్శలు ప్రజలు కోరుకోవడం లేదని, కాంగ్రెస్ పాలకులు హుందాగా వ్యవహరించాలని అన్నారు. కాంగ్రెస్ పాలనపట్ల ప్రజల్లో భ్రమలు తొలిగాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఇప్పుడు మాజీ సిఎం కేసీఆర్ పాలన గుర్తొస్తున్నదని అన్నారు. పదేళ్లపాటు బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధికి కెసిఆర్ పాటుపడ్డారని, 16 నెలలుగా ప్రతిపక్ష పాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు చేస్తున్నా మార్పు కనిపించడం లేదన్నారు. భాజపా, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలని మోదీ, ఆరు గ్యారంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేశాయని వేముల ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎవరిని అడిగినా కేసీఆర్ సీఎంగా ఉంటే బాగుండేదని అంటున్నారని చెప్పారు. వచ్చే నెలలో వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ సభ విజయవంత్ కోసం బిఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.

## ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

### అడుగంటుతున్న భూగర్భ జలాలు


### వడగళ్ల వానలతో స్వల్ప ఊరట

ఆదిలాబాద్ : ఎండల తీవ్రత పెరుగుతుండటంతో... ఉత్తర తెలంగాణ ప్రాంత వాసులు ఎండలకు భయపడుతున్నారు. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఇటీవల పలు ప్రాంతాల్లో వడగళ్ల వానలతో కొంత ఉపశమనం దక్కింది. వడగమరోవైపు ఎండలు మండుతుండడంతో భూగర్భ జలాలు ఆవిరవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గతేడాది సమృద్ధిగా వర్షాలు కురవడం, కాళేశ్వరం జలాలతో మిడ్ మానేరు ప్రాజెక్ట్, అనంతగిరి ప్రాజెక్ట్‌లోకి నీటిని ఎత్తిపోయడం వంటివాటితో జలకళను సంతరించు కున్నాయి. వీటితోపాటు చెరువుల్లోకి నీరు చేరింది. ఎటుచూసినా నీటి సవ్వడితో రైతులు సంబరపడ్డారు. ఈసారి ఏప్రిల్, మేలో తీవ్రం కావాల్సిన ఎండల ప్రతాపం మార్చి ప్రారంభంలోనే మొదలు కావడంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. మరోవైపు కరీంనగర్ జిల్లాలోని శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్, అన్నపూర్ణ ప్రాజెక్ట్‌లో కూడా నీటి మట్టం తగ్గింది. చెరువులు, కుంటల్లోనూ నీటి మట్టాలు తగ్గడంతో పాటు జిల్లాలో కొన్ని చోట్ల బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో కొన్ని చోట్ల రైతులు పంటలు రక్షించుకోవడానికి ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తున్నారు.. ఎండల తీవ్రత పెరగకముందే భూగర్భ జలాలు తగ్గుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలుచోట్ల రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తూ పొలాలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మొక్కజొన్న, వరి ఇతర పంటలకు నీరు అందక, ఎండ తీవ్రతకు పంటలు వాడిపోతున్నాయి. ఎండలు ముదిరితే పంటల పరిస్థితి ఎలా ఉంటుందోననే రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలకు నీటి అవసరం పెరుగుతున్న క్రమంలో భూగర్భ జలాలు తగ్గడం అందోళన కలిగిస్తోంది.



## నియంత్రణే సాధన సంపూర్ణ ఆత్మ దర్శనం

పొందిన వ్యక్తి భగవంతుడి దర్శనాన్నే పొందగలుగుతాడు. ఈ క్రమంలో 12 సాధనలు ఉన్నాయన్నాడు శ్రీకృష్ణభగవానుడు. గీతలోని 18వ అధ్యాయం మూడు శ్లోకాలలో (51, 52, 53) వాటిని వివరించాడు. నియంత్రణే సాధన.. సంపూర్ణ ఆత్మ దర్శనం పొందిన వ్యక్తి భగవంతుడి దర్శనాన్నే పొందగలుగుతాడు. ఈ క్రమంలో 12 సాధనలు ఉన్నాయన్నాడు శ్రీకృష్ణభగవానుడు. గీతలోని 18వ అధ్యాయం మూడు శ్లోకాలలో (51, 52, 53) వాటిని వివరించాడు. ఈ పన్నెండిటిలో మూడు సాధన చేయగలిగినా ఆత్మబలం పునరుత్తేజం అవుతుంది. ఈ పన్నెండు సాధనల్లో మొదటిది బుద్ధిని పవిత్రంగా ఉంచుకోవడం, రెండోది దృఢనిశ్చయం కలిగి ఉండటం, ఆహారంపై నియంత్రణ, దేహాన్ని, మనస్సును, వాక్కును నియంత్రించడం అనేవి కూడా ముఖ్యమైన సాధనలు. క్రోధాన్ని దరిచేరనీయక పోవడం, శాంతంగా ఉండేందుకు తీవ్రమైన ప్రయత్నం చేయడమూ సాధనే. వీటిలో కొన్నిటిని సాధన చేసినా మనలో ఆత్మబలం నిండుతుంది. అదే మనకు శ్రీరామరక్ష అవుతుంది. అప్పుడు వారు ఎంతటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని విజయసీమలకు చేరగలుగుతాం.



ఆధ్యాత్మికం

# ఆవిష్కర్త అవార్డు పొందిన రైతుకు ప్రత్యేక అభినందనలు

**- అదనపు కలెక్టర్ డి.వేణు**




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆవిష్కర్తగా జాతీయస్థాయి సంస్థ నుంచి అవార్డు పొందిన రైతు మల్లారెడ్డిని అదనపు కలెక్టర్ డి.వేణు అభినందించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రైతు ఆవిష్కరిత ఎర్రం మల్లారెడ్డిని కలిశారు. పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి డ్రం సీడర్ పద్ధతితో విత్తనాలు జల్లడం, ఇతర ఆధునిక పద్ధతులను పాటించి అత్యధికంగా వారి దిగుబడులు సాధించిన నేపథ్యంలో న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సంస్థ ఇన్నోవేటర్ ఫార్మర్ గా ఎంపిక చేసి అవార్డు అందించడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంబంధిత రైతును అభినందించి, ఆధునిక పద్ధతులను ఇతర రైతుల కూడా పాటించి అధిక దిగబడులు సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత రైతు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజలు చేసిన దరఖాస్తులపై తక్షణ చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





**భూపాలపల్లి, మార్చి - 24:(ది క్రైమ్ న్యూస్):** సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి 42 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చే సోమవారం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించబడిన అంశాలపై నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ "భగత్ సింగ్" కు ఇఫ్టు నివాళులు




**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** కామ్రేడ్ భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని ఐఎఫ్టియూ సభ్యులు ఆదివారం రాత్రి కాలనీ లో క్యాండిల్స్ ప్రదర్శనతో నివాళులర్పించారు. ఇఫ్టు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అశోక్ నాయకత్వంలో సభ్యులు స్థానిక యూనియన్ కార్యాలయం నుండి క్యాండిల్స్ వెలిగించి ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.. భారతదేశ బానిస సంకెళ్ళను తొలగించాలని, దేశ స్వాతంత్ర్యం కోరకు, పరాయి పాలన పీడనను వ్యతిరేకిస్తూ, యవ్వన దశలోనే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉరికంబాన్ని ముద్దాడిన కామ్రేడ్ భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖదేవ్ లాన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి, ట్రంప్ హంకారానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత, విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో అమలుకు సాధ్యం కానీ అనేక హామీలను ఇచ్చారని, నేడు వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నాయన్నారు. దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగం విరిగిపోతుందని, ఉద్యోగం ఉపాధి లేక నేటి యువత మారకద్రవ్యాల కు, మద్యానికి అలవాటు పడి జీవన సరళిలో దిగజారి పోతున్నారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థి, యువత పట్ల దేశ, రాష్ట్ర పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఉద్యమాలతో ఎండ గట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకు భగత్ సింగ్, రాజు గురు, శుద్దేవ్ ల ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్, ఐఎఫ్టియూ నాయకులు ఎం. కాంతయ్య, ప్రేమ్ కుమార్, వేముల రమేష్, కే. మల్లయ్య, లింగయ్య, కే. నారాయణ, లింగయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారం అందుకున్న శంకర్ గౌడ్




**రామగిరి(ది క్రైమ్ న్యూస్) మార్చి 24:** రామగిరి మండలం బేగంపేటకు చెందిన బుర్ర శంకర్ గౌడ్ కు బిట్ బిట్ డాన్స్ అకాడమీ సంస్థ సోమవారం ఉగాది పురస్కారం అందజేసి ఉత్తమ గాయకుడిగా అవార్డు అందజేశారు. గత 30 సంవత్సరాల నుండి కళా రంగంలో పరిసరాల పరిశుభ్రత, ఎయిడ్స్ నిర్మూలన, సారా నిషేధం, అక్షర ఉజ్వల, పచ్చదనం పరిశుభ్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అనేక సామాజిక గీతాలు పాడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నటువంటి శంకర్ గౌడ్ ఉగాది పురస్కారం, అవార్డు అందుకోవడం పట్ల ప్రముఖ రాజకీయ నాయకులు అభినందనలు, హర్షం వ్యక్తం చేశారు.

# పోలీసు శాఖలో పదోన్నతితో మరింత బాధ్యత

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- ఎఎస్ఐలుగా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్స్





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితోపాటు మరింత బాధ్యత పెరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్గా పని చేస్తూ ఎఎస్ఐలుగా పదోన్నతి పొందిన అధికారులకు సోమవారం సిపి కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా అభినందించి, వారికి ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని, మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పదోన్నతి ద్వారా పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఆరోగ్య సరక్షణపై అవగాహన



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ డివిజన్ ఓసిపి.3 ప్రాజెక్టు ఎస్ డి విభాగంలో సోమవారం ఆరోగ్య సంరక్షణ అవగాహన సదస్సు జరిగింది. ఉదయం డివిజన్ జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఆదేశాల మేరకు, సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ పద్మ పాల్గొని స్థానిక ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ వేసవికాలంలో ఆరోగ్య సంరక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. వడదెబ్బ తగిలినప్పుడు తలనొప్పి, తల తిరగడం, వాంతులు కావడం, నీరసం, వొళ్ళు నొప్పులు, కండరాల నొప్పుల వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వడదెబ్బ తీవ్రమైతే స్పృహ కోల్పోయి అపస్మారక స్థితిలోకి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. వడదెబ్బకి గురైన వ్యక్తిని నీడ ఉన్న ప్రదేశానికి తరలించి, అతని శరీరానికి గాలి తగిలేలా చూడాలని, అతను స్పృహలో ఉంటే "ఓఆర్ఎస్" ద్రవం లేదా, నిమ్మరసం లేదా, మజ్జిగని కొద్దికొద్దిగా తాగించాలని సూచించారు. తదనంతరం వైద్యులను సంప్రదించి, తగిన చికిత్స పొందాలన్నారు. వేసవి కాలంలో నీళ్లు ఎక్కువగా తాగాలని, తాజాగా వండిన ఆహారం మాత్రమే తినాలని, పుచ్చకాయ, కీర దోసకాయ, తాటి ముంజలు వంటివి తినాలని, తరచు నిమ్మరసం లేదా, మజ్జిగ లేదా, కొబ్బరినీళ్లు తాగాలని సూచించారు. మద్యపానం, శీతల పానీయాలు (కూల్ డ్రింక్స్), మాంసం, వేపుడు (ఫ్రై ఫుడ్స్) వంటలు తీసుకోకూడదన్నారు. అలాగే ఎండలోకి వెళ్లినప్పుడు లేతరంగు దుస్తులు, తలకు టోపి లేదా, తలపాగా ధరించాలని, ఇక ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని ఆరోగ్య అధికారిని పద్మ వివరించారు. ఈ సదస్సులో ఎస్డి సెక్షన్ ఇన్చార్జ్ జనార్ధన్, ఎస్ఇ శ్యామ్ సుందర్, రాంకిషోర్, ఏఐటీయూసీ నాయకులు శ్యాంసన్, రాజా సాగర్, సంక్షేమ అధికారులు పి. రాజు, షేక్ అజీజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

- నష్టపరిహారం తక్షణమే చెల్లాంచాలి - నియోజకవర్గంలో 2627 ఎకరాల్లో పంట నష్టం
- సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఈనెల 21న కురిసిన అకాల రాళ్ళ వర్షం, వడగండ్ల వాన పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో రైతులు పంట నష్టపోయారని, వారికి తక్షణమే పంట నష్టపరిహారం అందించాలని, అందుకు నిధులు విడుదల చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. హైదారాబాద్ లో అసెంబ్లీ హాల్లో సీఎం ఛాంబర్ లో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే విజయ రమణారావు కలిసి పంట నష్టం, రైతులకు పరిహారం చెల్లింపుపై వినతిపత్రం అందజేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని 2 మండలాల్లోని 11 గ్రామాల్లో 1035 మంది రైతులకు చెందిన వరిపంట దెబ్బతిందని, 6 మండలాల్లోని 28 గ్రామాల్లో 828 మంది రైతులకు చెందిన 1084 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు వర్షం వల్ల నష్టం వాటిల్లిందని సీఎంకు తెలిపారు. అలాగే ఒక మండలంలోని గ్రామంలో 30 మంది రైతులకు సంబంధించి 20 ఎకరాల్లో కూరగాయల తోటలు దెబ్బతిన్నాయని వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వ్యవసాయ అధికారులతో పంటనష్టం సర్వే చేయించి ప్రాథమిక అంచనా రూపొందించామని పేర్కొన్నారు. తాను స్వయంగా పెద్దపల్లి నియోజక వర్గంలోని పంటపొలాలు, మొక్కజొన్న చేన్లు, కూరగాయల తోటలను పరిశీలించి పంట నష్టంపై అధికారులతో సమీక్షించానని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. 1896 మంది రైతులకు చెందిన 2627 ఎకరాల్లో పంటలు నష్టపోయారని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని పంటనష్టపోయిన రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. ఇందుకు గాను దెబ్బతిన్న పంటలకు రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని సీఎంను ఎమ్మెల్యే కోరారు. అవసరమైన మేరకు నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి రైతులను ఆదుకుంటామని అభయమిచ్చారని ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. నష్టపరిహారం తక్షణమే అందేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతులకు తొందరలోనే పరిహారం అందించి ఆదుకుంటామని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు.

# రైతులను అరిగోస పేడుతున్నా సిఎం రేవంత్ రెడ్డి

**- మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**




**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పంట పోలాలను నీల్ల అందించాక రైతులను అరిగొస సిఎం రెవంత్ రెడ్డి అరిగోస పెడుతున్నారని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని టి.బి.జి.కె.ఎస్ కార్యాలయం లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నీరు లేక పంటలు ఎండిపోయి ప్రజలు తల్లడిల్లుతున్నారని, ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా ప్రశ్నించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎక్కడ చూసినా రైతులు అరిగోసపడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పంట పొలాలకు సరిగ్గా నీరు లేక రైతులు తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. దీంతో పాటు తాగడానికి మంచినీరు కూడా సరిగ్గా లేకపోవడం వల్ల ప్రజలు ఎన్నో తిప్పలను పడాల్సి వస్తుందన్నారు. ఎన్నికల సమయంలో సాధ్యం కానీ హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించేందుకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కార్యకర్తలతో కలిసి దాదాపు 180 కిలోమీటర్లు గోదావరి గోస పేరుతో పాదయాత్ర నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సమస్యలను వివరించారని పేర్కొన్నారు. దీనిపై కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఒకసారి గోదావరి వద్దకు వెళ్లి చూస్తే వారికే అర్థమవుతుందని, అందరికీ కనిపించి వారికి మాత్రమే కనిపించడం లేదంటే వాళ్లే అర్థం చేసుకోవాలని హితవు పలికారు. మండుటలో పాదయాత్ర నిర్వహిస్తే ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం అని అన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ పదవి దక్కించుకున్నదని కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి సాగు నీటిని ఆపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం తాగు, సాగు తాగునీటితో సస్యశ్యామలం అయ్యే వరకు ఊరుకునేది లేదన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం జలసిరిలను సంతరించుకుందన్నారు. ఈ విలేఖరుల సమావేశం లో నాయకులు కౌశిక హరి రాకం వేణు బోడ్డు రవీందర్ గాధం విజయ కల్వచర్ల కృష్ణ వేణి కవిత సరోజిని ఆడప శ్రీనివాస్ బొబ్బలి సతీశ్ కుమార్ సట్టు శ్రీనివాస్ బుర్ర వెంకన్న కొడి రామకృష్ణ రామరాజు అవునూరి వెంకటేష్ గుర్రం పద్మ వెంకటస్వామి ఓదేలు రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో (99) ఫిర్యాదులు..

- ప్రజావాణిలోనే కాకుండా ఎప్పుడైన అర్జీలు ఇవ్వడానికి వచ్చే దరఖాస్తుదారలతో గౌరవంగా వ్యవహారించి దరఖాస్తులు స్వీకరించాలని..
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం





**శామీర్ పేట, మార్చ్ 24 (ది క్రైమ్ న్యూస్):** ప్రజావాణిలోనే కాకుండా ఎప్పుడైన అర్జీలు ఇవ్వడానికి వచ్చే దరఖాస్తుదారలతో గౌరవంగా వ్యవహారించి దరఖాస్తులు స్వీకరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి మేడ్చెల్ జిల్లా కలెక్టరు స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (99) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రజావాణిలోనే ప్రజాభవన్ లో నిర్వహించిన ప్రజావాణి దరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టరు ఆదేశించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తు దారునికి సమాచారం తెలియపరచాలని జిల్లా అధికారులను కలెక్టరు ఆదేశించారు. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణ అవగాహనా ర్యాలీ

- పౌష్టికాహారం తీసుకుంటూ మందులు సక్రమంగా వాడినచో క్షయ వ్యాధి పూర్తిగా నయం
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. జి. అన్నాప్రసన్న కుమారి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని సోమవారం పెద్దపల్లి పట్టణంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి పురవీధుల గుండా అమర్ చంద్ కల్యాణమండపం వరకు క్షయ వ్యాధి నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం అమర్ చంద్ కల్యాణమండపం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా . జి. అన్నాప్రసన్న కుమారి మాట్లాడుతూ జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన నిక్షయ్ శివిర్ 100 రోజుల కార్యక్రమము ద్వారా హైరిస్క్ జనాభా 120345 మంది లక్ష్యం కాగా 132944 (110 శాతం) మందికి టి.బి. స్క్రీనింగ్ చేసి అందులో 14723 మందిని టి.బి. అనుమానితులను గుర్తించడం జరిగిందన్నారు. అందులో 8,584 మందికి తెమడ పరీక్ష మరియు 13263 మందికి ఎక్స్ %-% రే పరీక్ష నిర్వహించగా తెమడ పరీక్ష ద్వారా 226 మందికి మరియు ఎక్స్ రే ద్వారా 276 మందికి అనగా మొత్తం 502 మందిని క్షయ వ్యాధి సోకిన వారిగా గుర్తించడం జరిగిందిని, వీరందిరికి చికిత్స ప్రారంబించమని వీరికి పౌష్టికాహారం కోసం న్యూట్రిషన్ కిట్స్ లను చిన్న తరహా పరిశ్రమల సంస్థ సౌజన్యంతో అభయ ఫౌండేషన్ వారి ద్వారా అందించడం జరిగిందన్నారు. న్యూట్రిషన్ కిట్స్ ను 6 నెలలు లేదా చికిత్స పూర్తి అయ్యే కాలానికి నెలకు సుమారు రూ. 750/- విలువ చేసే న్యూట్రిషన్ కిట్ లను స్థానిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రతి నెల అందించడం జరుగుతుందని అన్నారు. ఈ నిక్షయ్ శివిర్ కార్యక్రమం విజయవంతమవుటకు జిల్లా కలెక్టర్ సహకారం ఎంతో ఉందని, ఎక్స్ రే మిషన్ ఇచ్చారని అన్నారు. సరియైన పౌష్టికాహారం తీసుకుంటూ మందులు సక్రమంగా వాడినచో ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని అన్నారు, ఈ వ్యాధి మందులతో పూర్తిగా నయం అవుతుందని ప్రజలు ఎటువంటి అపోహ పడకుండా ఈ వ్యాధి లక్షణాలు ఉన్నచో తెమడ లేదా ఎక్స్ రే పరీక్షలు చేయించుకొని క్షయ వ్యాధి సోకింది లేనిది నిర్ధారించుకొని మందులు వాడాలని అన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారు మందులు సక్రమంగా వాడలని, ఆల్కహాల్ , ధూమపానం అలవాటు ఉన్నచో మానుకోవాలని, ప్రోటీన్ ఉండే ఆహారం ఎక్కువగా తీసుకోవాలని, వారికిచ్చిన న్యూట్రిషన్ కిట్స్ లోని ప్రోటీన్ మరియు ఇతర సరకులను నెల మొత్తం వారికి మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ అవగాహనా కార్యక్రమాలలో పాల్గొన్న టిబి ఛాంపియన్ వి . రామకృష్ణ ను సన్మానించారు. ఈ కార్యక్రమం లో పద్మ పాణి స్వచ్ఛంద సంస్థ , వై ఆర్ జి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని వారి సేవలను వివరించారు. కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. 502 మంది క్షయ వ్యాధి గ్రస్తులు తప్పకుండా మందులు వాడేలా చూసే బాధ్యత మనందరిదని ఉద్ఘాటించారు. ఈ మందులు రెండు వారాల వరకు వాడినచో ఇతరులకు ఈ వ్యాధిని వ్యాప్తి చెందించరు కానీ బ్యాక్టీరియా వారి శరీరంలో వుండును, కాబట్టి ఆరు నెలల వరకు మందులు వాడాలని అన్నారు. అదే విధంగా 2 నెలలకు, 4 నెలలకు మరియు 6 నెలలకు ఫాలోఅప్ కు రావాలి అంటే తెమడ పరీక్ష పాజిటివ్ వచ్చిన వారు మళ్ళీ తెమడ పరీక్ష, ఎక్స్ రే పరీక్ష పాజిటివ్ వచ్చిన వారు మళ్ళీ ఎక్స్ రే పరీక్ష చేయించుకోవాలి. అవసరం అయినచో మందులు మారుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టి బి ప్రోగ్రామ్ అధికారి డా కె . వి సుధాకర్ రెడ్డి, ఇతర ప్రోగ్రామ్ అధికారులు డా. బి . శ్రీ రాములు , డా.వి. వాణి శ్రీ , డా. బి. కిరణ్ కుమార్ , వైద్యాధికారి డా. శ్రవణ్ కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కె. రాజగోపాల్ , ఐ సి టి ఎస్, టి బి ప్రోగ్రాం సిబ్బంది , ఎ. ఎన్. ఎం. లు పాల్గొన్నారు.

# చంపేస్తామని రియల్ మాఫియా నన్ను బెదిరిస్తున్నారు

- షోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్న పట్టించుకోని స్థానిక యంత్రాంగం
- హైకోర్టు న్యాయవాది ఇనుముల



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్)మార్చి 24:** ఇటీవల దారుణ హత్యకు గురయినా భూపాలపల్లికి చెందిన నాగవెల్లి రాజలింగమూర్తి లాగా తనను కూడా చంపేస్తామని బెదిరింపులకు గురి చేయడమే కాకుండా, సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్స్ చేస్తూ... పోస్టింగ్స్ పెడుతూ, కామెంట్స్ రాస్తూ మంథనికి చెందిన ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరూ రియల్ మాఫియా వ్యక్తులు తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని హైకోర్టు న్యాయవాది, మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం మంథనిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడుతూ మంథనికి చెందిన ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా వ్యక్తులు గత ఆరు నెలలుగా వివిధ రకాలుగా బెదిరింపులకు గురి చేయడమే కాకుండా సోషల్ మీడియా లో తన యొక్క వ్యక్తిగత జీవితంతో పాటు, తను ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది వృత్తిపై తన కుటుంబ సభ్యులపైన అనేక మార్లు పరోక్షంగా పోస్టింగ్స్ చేస్తూ ఉండగా, కొందరు మీడియా వారు అతి ఉత్సాహంతో సొంతంగా టైటిల్ పెట్టి రాసిన దానిని లీడ్ తీసుకొని రకరకాల ట్రోల్స్ చేస్తున్నారు. "ఒకడేమో ఇగ సంగతి చెప్పుడే" అంటూ ఒక్కడూ... మరొకడేమో "చుక్కల్లో కెక్కినాడు "అంటూ ఇక సాంగ్ వేసుడే అని మరొకడు... " మంథనికి వస్తే వెంట తుపాకీ మనిషిని తెచ్చుకో" అని ఇంకొకడు... ఇలా గత ఆరు నెలలుగా రకరకాలుగా తనపై, తన వైకల్యం పై, వృత్తి పరంగా సోషల్ మీడియాలో పోస్టింగ్స్ చేస్తున్న ఇంతకాలం మౌనంగా ఉన్నానని అన్నారు. కానీ గత ఆరు నెలలుగా మంథని లో తనపై రాజకీయ ఆధిపత్య విభేదాల కారణంగా తమ ఇంటి పెద్దదిక్కు అయిన తన తండ్రిని కొందరి వేధింపులు, మరి కొందరు పెట్టిన మానసిక క్షోభ కారణంగా వారు ఫిబ్రవరి 12న ఆకస్మికంగా మృతి చెందగా ఓవైపు తండ్రిని కోల్పోయిన బాధలో ఉంటే అదే నెల 19న భూపాలపల్లి లో దారుణ హత్యకు గురయినా నాగవెల్లి రాజలింగమూర్తి ఘటన తర్వాత నన్ను రకరకాల బెదిరింపులకు గురి చేయడమే కాకుండా ఏకంగా తనపై "భూపాలపల్లి రాజలింగమూర్తి "లాగా ఇక్కడ కూడా అదే కథ పునరావృతం చేస్తామని, తరువాత టార్గెట్ తానే అంటూ సోషల్ మీడియాలో పోస్టింగ్స్, కామెంట్స్ పెట్టడం జరిగిందని అన్నారు. కాగా సోషల్ మీడియా పై నిఘా ఉందని, తప్పుడు పోస్టింగ్స్ చేస్తే కేసులే కాకుండా పి. డి. ఆక్ట్ పెడతామని పత్రికల్లో ప్రకటనలు ఇచ్చే యంత్రాంగం గత ఆరు నెలలుగా తనపై జరుగుతున్న సోషల్ మీడియా ట్రోల్స్ పై స్థానిక యంత్రాంగం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. కాగా ఇప్పటికే గత నాలుగు ఏండ్ల క్రితం మంథని ప్రాంతంలో నడి రోడ్డుపై దారుణ హత్యకు గురయినా న్యాయవాద దంపతుల ఘటన మరువక ముందే అదే న్యాయవాద వృత్తిలో ఉన్న తనకు కూడా ప్రతిపక్ష పార్టీకి చెందిన రియల్ మాఫియా తో ప్రాణ భయం ఉందని తెలిపారు. రాష్టంలో ప్రభుత్వం మారిన తర్వాత కూడా తనకున్న పాత శత్రువులతో పాటు కొత్తగా తయారయినా శత్రువులు అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ఇంకా వారే అధికారంలో ఉన్నట్టు అనేక అక్రమాలు చేస్తున్నారు. వారికి స్థానిక యంత్రాంగం కూడా పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా కాళేశ్వరం ప్రాజెక్టు తో పాటు అనేక భూములపై కేసులు వేసిన నాగవెల్లి రాజలింగమూర్తి లాగానే తాను కూడా గతంలో కొంతమంది రాజకీయ నేతలపై, ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారితో పాటు, మంథని మున్సిపల్ పరిధిలో గల గంగాపురి వద్ద ఉన్న కోట్లాది రూపాయల విలువ చేసే రెండున్నర ఎకరాల గాయిరాన్ ప్రభుత్వ భూమిపై గౌరవ హైకోర్టులో దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల వాజ్యం ఇంకా పెండింగ్ లో ఉన్నందున, అట్టి భూమిని డెవలప్ తీసుకున్న కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా వ్యక్తుల వలన కూడా తనకు ప్రాణ భయం ఉందన్న విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అంతేకాకుండా తామే పెద్ద నీతివంతులుగా పోజు కొడుతున్న కొంతమంది గత ప్రభుత్వం నుండి నేటి ప్రభుత్వం దాకా కాళేశ్వరం నుండి మొదలుకొని పెద్దపల్లి దాకా అనేక విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించి,తప్పుడు రికార్డులతో ప్రభుత్వాన్ని, బ్యాంకులను మోసం చేసి కోట్లాది రూపాయలు అక్రమంగా పొందడమే కాకుండా, రియల్ ఎస్టేట్ పేరిట ప్రజలను, పెట్టుబడుల పేరిట అమాయకులను మోసం చేసి పెట్టుబడి పెట్టిన డబ్బులు ఇవ్వకుండా బెదిస్తున్న వైనంతో పాటు ఇటీవల మంథనిలో దాదాపు 50 లక్షల రూపాయల విలువ చేసే మున్సిపల్ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి, అక్రమంగా రిజిస్ట్రేషన్ కూడా చేసిన విషయాలు, వారు చేసిన అక్రమాలు కూడా త్వరలో ప్రజల ముందు ఉంచుతానని అన్నారు. అందుకే తనకు గతంలో మూడున్నర ఏండ్ల పాటు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన గన్ మెన్ సౌకర్యాన్ని కొందరు కావాలని టార్గెట్ చేసి, గన్ మెన్ సౌకర్యాన్ని తొలగించి, రక్షణ లేని తనను ఈజీగా చంపడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. అంతే కాకుండా తనపై కొందరు ప్రతిపక్ష పార్టీలకు చెందిన వ్యక్తులతో పాటు సొంత పార్టీలో తనకు పడని కొంతమంది పెద్ద మనుషులు వెనుక ఉండి ముందు కొందరు కిరాయి వ్యక్తులను పెట్టి వారితో ఇలా సోషల్ మీడియాతో పాటు వ్యక్తిగతంగా తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. దీనిపై రాష్టంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలను ఆశ్రయిస్తానని, తనకు, తన కుటుంబ సభ్యులకు ఎలాంటి హాని జరిగిన పూర్తి భాద్యత స్థానిక యంత్రాంగం తో పాటు పరోక్షంగా మాఫియా కు సహకారం అందిస్తున్న మరో పది మంది భాద్యులని, వారు ఎవరన్నదీ రాష్టం లోని ప్రజాస్వామ్య సంస్థలతో పాటు, ప్రభుత్వ వ్యవస్థలకు తెలుపుతానని పత్రికా ముఖంగా తెలుపడం జరిగిందని అన్నారు. ఈ విషయాలను మంథని ప్రాంత ప్రజలు గమనించాలని కోరారు.

# అఖిల భారతీయ కార్మిక మహాసంఘ్ జాతీయ అధ్యక్షుడిగా కంది శ్రీనివాస్ గౌడ్

- హర్షం వ్యక్తం చేసిన పెద్దపల్లి జిల్లా బిఎంఎస్ కార్యవర్గం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఒరిస్సా రాష్ట్రంలోని తాల్చేరు లో 22 నుండి 23వ తారీకు వరకు జరిగిన భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ అయినా అఖిల భారతీయ కాంట్రాక్టు కార్మిక మహాసంఘ్ జాతీయ మహాసభలను ఘనంగా నిర్వహించింది. ఈ మహాసభకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కేరళ కర్ణాటక రాజస్థాన్ మహారాష్ట్ర బీహార్ పలు రాష్ట్రాలకు సంబంధించిన కార్మిక నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్రం నుండి అఖిల భారతీయ కాంట్రాక్ట్ కార్మిక మహాసంఘ్ జాతీయ అధ్యక్షుడిగా కంది శ్రీనివాస్ గౌడ్ ను ఎన్నుకోవడం పట్ల పెద్దపల్లి జిల్లా బిఎంఎస్ కార్యవర్గం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత కార్మిక మహా సంఘం జాతీయ అధ్యక్షుడు కంది శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని వేతన సంహిత కోడ్ సామాజిక సాంహిత కోడ్‌ను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మిక రంగంలోని కాంట్రాక్ట్ వ్యవస్థలో కార్మికుల దోపిడీ అన్యాయాల నియంత్రణకు పటిష్టమైన చట్టం తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. కార్మిక సంక్షేమ మండళ్ళ ద్వారా ఫిర్యాదు పరిష్కార మార్గాలను మరింత బలపరిచి కార్మికులకు సులభతరంగా న్యాయం పొందేలా కృషి చేస్తామన్నారు. ఒకే దేశం ఒకే వేతన విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ అలాగే బోనస్ అర్హతను 42 వేలకు పెంచాలని ఆయన అన్నారు. ప్రావిడెంట్ ఫండ్ ను వాస్తవ జీతం ద్వారా గణించి ఇవ్వాలి అలాగే పెన్షన్ ద్రవ్యయోల్బణ భత్యంతో కలిపి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభలో బిఎంఎస్ కేంద్ర కార్యదర్శి రామ్ నాథ్ గణేష్ వేలు రాధాకృష్ణన్ కె.వి రాధాకృష్ణన్ ఒడిశా రాష్ట్ర బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి పృధ్విరాజ్ పాండా ఏ బి టి ఎం ఎం ప్రధాన కార్యదర్శి సచిన్ మేంగలే తపన్ డే దేవేంద్ర కౌశిక్ అనిల్ కుమార్ సాహు శ్రీనివాస రావులు పాల్గొని కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన వేతన సామాజిక భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామన్నారు.

# షీ టీం అవగాహన సదస్సు



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** అంతర్గాం మండలం కుందనపల్లి కెజిబివిలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. షీ టీం ఇన్‌ఛార్జి, ఎస్ఐ లావణ్య మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో, కాలేజీల వద్ద షీ టీంలను నిరంతరం ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని సూచించారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్స్ బారీన పడుతున్నారని, వాటి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు స్నేహలత, సురేష్, భరోసా టీమ్, ఎస్ఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై రాష్ట్ర కార్యదర్శి రాక

- నేడు పెద్దపల్లి జిల్లాకు రానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపల్లి జిల్లాకు మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ వస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు తెలిపారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసమస్యలపై పోరాడుతున్న పోరాడుతున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నేడు పెద్దపల్లి జిల్లాకు వస్తున్నారని పెద్దపల్లి కమాన్ నుండి అంబెద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ ఉంటుందని సిపిఎం నాయకులు ప్రజలు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి అంబెద్కర్ గారికి పూలమాల వేసి గోదావరిఖనిలో జరిగే ధర్నా కార్యక్రమనికి హాజరై ప్రజల సమస్యలు పరిష్కరించాలని గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఇంటి నిర్మాణానికి భూమితో పాటు ఐదు లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలని జరిగే కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని, కావున ఇట్టి కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లెపల్లి అశోక్, సిపెల్లి రవీందర్, మొదుంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సిఎం కేసీఆర్‌ని బదునాం చేసేందుకే కాళేశ్వరం పై కుట్రలు

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మాజీముఖ్యమంత్రి కేసీఆర్ ని బాదునాం చేయాలని బీఆర్ఎస్ పార్టీపై కుట్రతో కాళేశ్వరం ప్రాజెక్టులోని నీళ్లను కిందకి వదిలి గోదావరిని ఎండబెట్టి తెలంగాణ రైతంగాన్ని కన్నీళ్లు పెట్టిస్తున్నా రేవంత్ సర్కార్‌లు పతనం తప్పదని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. రైతులపట్ల ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దీష్టి బోమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తలపునా పారుతుంది గోదారినీ చెనునీ చేలుక ఎడారి అన్నట్లుగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వంవ్యవరిస్తుందన్నారు. మాజీ సిఎం కేసీఆర్ పాలనలో రైతాంగం సంతోషంగా బతికారన్నారు. రైతులకు సాగునీరు సకాలంలో ఎరువుల పంపిణి రైతి బంధు అందించి రైతులను రాజులు మార్చారన్నారు. గోదావరినదిని రివర్స్ పంపింగ్ చేసి నింపాలని డిమాండ్ చేశారు.

# ఆశజూపి ఆశావహుల నోట్లో మట్టికొడుతున్న ప్రభుత్వం

**- రేషన్ కార్డులు ఇవ్వలేని ప్రభుత్వాలు రుణ మంజూరుకు రేషన్ కార్డు తప్పనిసరి చెయడం సిగ్గుచేటు - నిరుద్యోగులతో చేలగటం ఆడకండి**

**- స్కీములు, రుణాలు అంటూ ప్రజలను వెర్రివాళ్లను చేయకండి: మద్దెల దినేష్**



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన వారందరికీ వర్తింపజేయాలని, షరతులు లేకుండా అర్హులకు రుణాలు ఇవ్వాలని ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ నాయకులు మద్దెల దినేష్, గడప శ్రీకాంత్, రేణుకుంట్ల నరేందర్, కొమ్ము చందు యాదవలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకానికి సంబంధించి ప్రభుత్వం నిబంధనలు సడలించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం అనేక నిబంధనలతో కూడుకొని ఉండటం వల్ల చాలామంది నిరుద్యోగులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలను సడలించాలన్నారు. రేషన్ కార్డులు,రాబడి ధృవీకరణ పత్రాలు,బ్యాంకు సూరిటీలు, ఇంటర్వ్యూల విషయంలో సడలింపులు ఇవ్వాలన్నారు. రేషన్ కార్డులు ఇవ్వలేని ప్రభుత్వాలు తమ పథకాలను ఉపయోగించుకోండి రుణాలు తీసుకోండి వ్యాపారాలు పెట్టుకోండి అని కల్లబొల్లి కబుర్లు చెప్పి నిరుద్యోగ యువతను,ప్రజలను వెర్రివాళ్లనుచేయడం సరైంది కాదని విమర్శించారు. ఇన్కమ్ సర్టిఫికెట్ ఖచ్చితంగా ఉండాలని నిబంధనల వాళ్ళ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ సంబంధిత కార్యాలయాల చుట్టూ పడిగాపులు పడుతున్నారని, కావున రేషన్ కార్డులు వార్షిక ఆదాయం ధ్రువీకరణ పత్రాలు ఉండాలని కోరడం జరుగుతుందని అవి లేక సమయానికి అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున పథకం పై అనేక ఆంక్షలు సవరించాలని,ఈ పథకం నిర్ణీత రోజులు కాకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం

**- గైర్హాజరు కాకుండా, బాధ్యతగా విధులు నిర్వహించాలి**

**- అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు**





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 24:** సింగరేణి సంస్థలో ఉద్యోగంరావడం ఒకవరమని, గైర్హాజరు కాకుండా, బాధ్యతగా విధులు నిర్వహించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు అన్నారు.అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 4 గురికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను సోమవారం జి.ఎం.కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో అడ్రియాల ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం నాయకుడు కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై.పి.ఎం. వి.సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**• జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, మార్చి -24:(ది క్రైమ్ న్యూస్):** ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించ గలమని తెలిపారు. సంక్రమిత వ్యాధుల్లో క్షయ ఒకటని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలను హరించేస్తుందని తెలిపారు. మైకో బ్యాక్టీరియా క్రిమి వల్ల ట్యూబర్క్యులోసిస్ (క్షయ) వ్యాపిస్తుందని, ప్రతి లక్ష మందిలో 206 మంది దీని బారిన పడుతున్నారన్నారు. వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి క్షయ బాధితులను గుర్తిస్తున్నారని తెలిపారు. వ్యాధిగ్రస్తులు సకాలంలో మందులు వాడక పోవడంతో ఇతరులకు సోకే ప్రమాదం ఉందని అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. బాధితులకు మందులు అందజేస్తూ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం నిర్వహిస్తు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. వ్యాధి సోకిన వ్యక్తులు దగ్గితే వారి నుంచి బ్యాక్టీరియా మరొకరికి సోకుతుందని, తద్వారా రోగనిరోధక శక్తి తగ్గిన సమయంలో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అంటువ్యాధి కావడంతో ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ క్షయ బారిన పడే ప్రమాదం ఉందని, పూర్వీకుల నుంచి సోకే వ్యాధి కాదని, కేవలం దగ్గు ద్వారా వ్యాపించే ప్రాణాంతకరమైన వ్యాధి క్షయ అని, ఇది గాలి ద్వారా ఊపిరితిత్తులకు సోకుతుందని, అక్కడి నుంచి మెదడు, కిడ్నీ ఇతర భాగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు దానికి సంబంధించిన లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. క్షయకు గురిచేసే వైరస్ ఊపిరితిత్తుల్లో నివసిస్తుంది కాబట్టి పోషకాహార లోపంతో బాధపడే వారికి, వెంటిలేషన్ సరిగా లేని ఇళ్లలో ఉండే వారికి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి, మధుమేహం హెచ్ఐవి బాధితులకు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. వ్యాధి బారిన పడిన వారిలో ఎడతెరిపిలేని దగ్గు, దగ్గినప్పుడు రక్తం పడటం, సాయంత్రం వేళ జ్వరం రావడం, నీరసంగా ఉండటం, బరువు తగ్గడం, చాతిలో నొప్పి, ఆయాసం అధికంగా ఉండడం, ఆకలి మందగించడం, వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. మైక్రోస్కోపీ ఆర్ పిసిఆర్, సి బి నాట్ పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధిని నిర్ధారిస్తారని తెలిపారు. క్షయ పై అందరికీ అవగాహన ఉండాలని, అప్పుడే నియంత్రణ సాధ్యమవుతుందని, మధుమేహ బాధితులు వృద్ధులు, పొగ తాగే అలవాటు ఉన్నవాళ్లు, గుట్కా, పాన్ తినేవారు, ఈ వ్యాధి లక్షణాలు కలిగి ఉన్నప్పుడు వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి పిహెచ్సిలో ఈ పరీక్షలు చేసి అన్ని రకాల మందులు ఇస్తారని, క్షయ వ్యాధి బారిన పడినవారు ఆరు నెలలపాటు క్రమం తప్పకుండా మందులు వాడాలని తెలిపారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు అందించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి అవగాహన స్టాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, డాక్టర్ శ్రీదేవి, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో నిర్మాణాత్మక కమిటీ సమావేశం



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా జీఎం కార్యాలయంలో సోమవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నిర్మాణాత్మక కమిటి సభ్యులతో సమావేశం జరిగింది. సాయంత్రం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏరియా అఫిషియెటింగ్ జీఎం ఎం. రాముడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏరియాలో నెలకొన్న పలు సమస్యలను నిర్మాణాత్మక కమిటి సభ్యులు అఫిషియెటింగ్ జిఎం దృష్టికి తెచ్చి వాటిపై చర్చించడం జరిగింది. ఏరియా అధికారులతో గుర్తింపు సంఘం నిర్మాణాత్మక కమిటి సభ్యులు చర్చించిన అంశాలు ఇలా ఉన్నాయి. 1, ఈనెల 4న యాజమాన్యం వేసిన నోటీసు బోర్డు ప్రకారం ఫిబ్రవరి నెలలో 22 మస్టర్ లు చేసిన ప్రతి కార్మికునికి స్పెషల్ ఇన్సెంటివ్ చెల్లించాలి. 2, డయల్ యువర్ జియం, మీట్ యువర్ జియం, కాలనీలో పాదయాత్రల ను చేపట్టాలి. 3, ప్రాజెక్టు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంటు లో ప్లేడే, పి.హెచ్.డి ల సంఖ్యను అవసరాలను బట్టి పెంచాలి. ఫ్రీవే బిన్ లోడింగ్, కంట్రోల్ రూమ్ జూనియర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహించే వారికి యాక్టింగ్ లు కట్టివ్వాలి. 4, పోతన కాలని, కాలనీ లోని మహాత్మా గాంధీ నగర్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి. 5, వకీల్ పల్లి గని ట్రేడ్స్ మెన్లకు రెస్ట్ రూమ్, మైనింగ్ స్టాఫ్, ఈ%డ%ఎం ఫోర్ మెన్ల కు రెస్ట్ రూమ్, టాయిలెట్స్ ను నిర్మించాలి. 6, బేస్ వర్క్ షాప్ టైర్ సెక్షన్ లో టైర్లు మరమ్మత్తులు చేయడానికి షెడ్ నిర్మించాలి. ఆటో ఎలక్ట్రికల్ సెక్షన్లో యాక్టింగ్ ఫోర్మేన్ గా విధులు నిర్వహించే ఎలక్ట్రీషియన్ లకు యాక్టింగ్ కట్టివ్వాలి. అంతేకాకుండా ఫేస్.2 కోల్ ప్లాంటులో ఫ్రీ వే బిన్ ఆపరేటర్ కి యాక్టింగ్ ఇవ్వాలి. కన్వేయర్ నడిపేవారికి సిఒపి యాక్టింగ్ ఇవ్వాలి. ఎలక్ట్రికల్ ఫోర్మేన్ కు అవసరమైన మ్యాన్ పవర్, కాలనీ లో ఉన్న లైబ్రరీ లో డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్ కి వాటర్ సప్లై, కూలర్స్, రీడింగ్ టేబుల్ %డ% చైర్స్, హిందూ న్యూస్ పేపర్, సీలింగ్ పాన్స్, రూప్ సీలింగ్, అదునాతన పుస్తకాలు వంటివి ఏర్పాటు చేయాలని, జీఎం కార్యాలయం, ఓసిపి.త్రి, వకీల్ పల్లి గని, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్స్, ప్రాజెక్టు స్టోర్స్ లలో అవసరమవు క్లర్క్ లను నియమించాలి, యాక్టింగ్ చేస్తున్న యాక్టింగ్ క్లర్క్ లను క్లర్క్ లను పర్మినెంట్ చేయాలి, ప్రాజెక్టులో అవసరమగు యంత్రాలు, వాటి మరమ్మత్తులకు విడిభాగాలు అన్నింటిని తెప్పించాలి. చెక్ పోస్టులను మరిన్ని పెంచాలి. కాలనీలోని పంపిణీ ఆర్ ఓ ప్లాంట్ కు బోర్ వేయించాలి, ఇంకా తదితర సమస్యలను కమిటీ సభ్యులు యాజమాన్యం దృష్టికి తెచ్చారు. ఇక సభ్యులు తెలియజేసిన సమస్యలపై అఫిషియేటింగ్ జీఎం రాముడు మాట్లాడుతూ.. ఏరియాలలో నిర్ణయం తీసుకునే సమస్యలను సంభంధిత అధికారులకు పూర్తి చేయడం జరుగుతుందని, కార్పొరేట్ ఉన్నత స్థాయి అధికారుల అనుమతులు, పరిష్కార సాధ్యాసాధ్యాలు పరిగణంలోకి తీసుకొని నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నిర్మాణాత్మక కమిటి సభ్యులు కె.రాజరత్నం, జి.రవీందర్, బి.శ్యాంసన్, జి.సాంబశివరావ్, ఏ.రవి కుమార్, ఎం.మహేందర్ అధికారులు నర్సింహారావ్, ఎర్రన్న, సంతోష్ కుమార్, ధనుంజయ, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, మురళీకృష్ణ, జి.డేవిడ్, మెడికల్ సూపరింటెండెంట్ డా. మహిపాల్, వేణుగోపాల్, సతీష్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ భూలక్ష్మి సమేత బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు




**కమాన్పూర్ (ది క్రైమ్ న్యూస్):** కమాన్‌పూర్ గుండారం గ్రామంలో శ్రీ లక్ష్మీ భూలక్ష్మి సమేత బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు శేషం కిష్టయ్య శేషం సురేష్ ల వేద మంత్రోత్సవాలతో అభిషేకాలు, హెూమాలను నిర్వహించారు. మహిళలు అమ్మ వార్లకు ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రజలకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా నడుపుతున్న పెట్రోల్ బంక్ సీజ్

**- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్**

**- కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని భార్గవి సర్వీస్ స్టేషన్‌ను సీజ్ చేసిన అధికారులు**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** లైసెన్స్ లేకుండా నడుపుతున్న పెట్రోల్ బంక్ ను సీజ్ చేస్తున్నట్టు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు.సోమవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని భార్గవి సర్వీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి లైసెన్సు లేని కారణంగా సీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ తనిఖీలలో భార్గవి సర్వీస్ స్టేషన్ (యజమాని వి.రమేష్ ) ఫారం బీ లైసెన్స్ లేకుండానే వ్యాపారం చేస్తున్నట్లు గమనించి సీజ్ చేశామని అన్నారు. పెట్రోల్ బంక్ లో 20 లక్షల 37 వేల 248 రూపాయల విలువ గల ఉన్న 9992 లీటర్ల పెట్రోల్, 10,022 లీటర్ల డీజిల్ లను కూడా సీజ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ తనిఖీలలో డిప్యూటీ తహసిల్దారులు సంతోష్ సింగ్ ఠాగూర్, రవీందర్,సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.



## తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి ఎన్నిక

**- డా॥ఎం సముద్రాల విజయ సారధి మూడవసారి ఎన్నిక**





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 24:** తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య (టిబిఎస్ఎస్ఎస్) రాష్ట్రకోశాధికారిగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం శ్రీ భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గ్రహీత సముద్రాల విజయసారథి వరుసగా మూడవసారి ఎన్నికయ్యారు.ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ సన్నిధిలో జరిగిన తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నూతన కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి ఎన్నికలలో వ్యవస్థాపక చైర్మన్ గా వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, నూతన అధ్యక్షులుగా మోతుకూరు రామేశ్వరశర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వైద్య ప్రభాకర శర్మ మరియు కోశాధికారిగా డాక్టరేట్ గ్రహీత సముద్రాల విజయసారధిలు ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి దేశపతి రాజశేఖర్ శర్మ తెలిపారు. కాగా వీరి ఎన్నికపట్ల పెద్దపల్లి జిల్లా టిబిఎస్ఎస్ఎస్ అధ్యక్షులు గిరిప్రగడ వెంకట కిషన్ రావు, ప్రధాన కార్యదర్శి ఎదునూరి ప్రభాకర్ రావు, తాడూరి లక్ష్మణరావు, పెండ్యాల మహేష్, వల్లూరు సంపత్ కుమార్ శర్మలతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకంతో సంఘ సేవకునిగా గుర్తించి రాష్ట్ర కోశాధికారిగా మూడోసారి ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ విజయసారథి కృతజ్ఞతలు తెలిపారు.

## పొలంలోకి దూసుకెళ్లిన బస్సు.... తప్పిన ప్రమాదం



**బెజ్జంకి (ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం ముత్తన్నపేట స్టేజి సమీపంలోని కల్వర్టు వద్ద సోమవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు కల్వర్టు దిగి పంట పొలంలోకి దూసుకెళ్లగా తృటిలో ప్రమాదం తప్పింది. కాగా అకస్మాత్తుగా స్టీరింగ్ రాడ్డు విరగడంతో ప్రమాదాన్ని తప్పించేందుకే బస్సును పొలాల వైపు పోనివ్వడం జరిగిందని బస్సులో41 మంది ప్రయాణికులు ఉండగా ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని డ్రైవర్ తెలిపారు.

# క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి ప్రాథమిక దశలోనే అనుమానితులను గుర్తించాలి

## • డి ఎం హెచ్ ఓ డాక్టర్ సి ఉమా గౌరీ





**శామీర్ పేట,మార్చ్ 24 (ది క్రైమ్ న్యూస్):** మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో సోమవారం కూకట్పల్లిలోని రాందేవ్ రావ్ హాస్పిటల్లో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం 2025 నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అదితిగా పాల్గొన్నారు. డి ఎం హెచ్ ఓ డాక్టర్ సి ఉమాగౌరీ ప్రసంగిస్తూ జిల్లాలో ఆరు టీబీ యూనిట్ సెంటర్లు, 26 డిసిగ్నేటెడ్ మైక్రోస్కోపీ సెంటర్లు, ఆరు ట్రూ నాట్ సెంటర్లు ఒక సి బి నాట్సె సెంటర్లో ఉచితంగా తెమడ పరీక్షలు నిర్వహించబడుతున్నాయని, వ్యాధి నిర్ధారణ అయినవారికి ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచిత టీబీ మందులని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు, క్షయ వ్యాధి సోకిన వారికి రూపాయలు వెయ్యి డైరెక్ట్ బెనిఫిట్స్ ట్రాన్స్ఫర్ పోషక ఆహార నిమిత్తమై ఇస్తున్నామని అలాగే కొత్తగా 4 ట్రూ నాట్ సెంటర్లను జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నర్సింగ్ స్టూడెంట్స్ క్షయ నివారణ సిబ్బంది ఆశాలు హాజరై ర్యాలీలో పాల్గొన్నారు, విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి ప్రాథమిక దశలోనే అనుమానితులను గుర్తించి దగ్గర్లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో తెమడ పరీక్ష చేయించి త్వరితగతిన మందులు అందించమని సిబ్బంది ఉద్దేశించి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేయడం జరిగినది. అలాగే జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీదేవి నర్సింగ్ స్టూడెంట్స్ ఆశాలు, క్షయ నివారణ సిబ్బందితో క్షయ వ్యాధి నిర్మూలనకు తోడ్పడతామని ప్రతిజ్ఞ చేయించారు. మెరుగైన సేవలు అందిస్తూ ఈ ప్రోగ్రాం ని నడిపిస్తున్న సిబ్బందికి పురస్కారాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శోభరాజ్, జిల్లా ఎన్టిపి ప్రోగ్రాం ఆఫీసర్ డా వై శ్రీదేవి, డి ఐ ఓ డాక్టర్ కౌశిక్, స్థానిక కార్పొరేటర్ పి శిరీష, బాలానగర్ వైద్యాధికారి డాక్టర్ పద్మావతి, డాక్టర్ మమత డాక్టర్ మౌనిక, డాక్టర్ కమలాకర్ మెడికల్ డైరెక్టర్ రామ్దేవరావు హాస్పిటల్, డాక్టర్ అర్చన ప్రిన్సిపల్ కుముదినీ దేవి నర్సింగ్ కాలేజ్, తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 29వ తేదీన జిల్లాలో నిర్వహించే

# వాటర్ షెడ్ యాత్రను విజయవంతం చేయాలి

## • జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి, మార్చి - 24:(ది క్రైమ్ న్యూస్):** సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు మందిరంలో వివిధ శాఖల అధికారులతో వాటర్ షెడ్ యాత్ర నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి వినియోగం, భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఈ నెల 22 న అదిలాబాదు లో మొదలైన యాత్ర 29వ తేదీన మన జిల్లాలో కొనసాగు తుందని తెలిపారు. జిల్లాలోని రేగొండ, పలిమల, మల్హార్ మండలాల్లోని మండలానికి రెండు గ్రామాల చొప్పున ఈ యాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు. నీటి పరిరక్షణ, సాగునీటి వనరుల పునరుద్ధరణ లక్ష్యంగా "వాటర్ షెడ్ యాత్ర" చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. నీటి నిల్వలను మెరుగుపరచడం, భూగర్భజలాలను రీఛార్జ్ చేయడం, రైతులకు నీటి సదుపాయం అందించడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ వాటర్ షెడ్ యాత్రలో లైన్ డిపార్ట్ మెంటు అధికారులతో పాటు వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, పంచాయితి రాజ్, ఉద్యానవనశాఖ, భూగర్భ జల శాఖ, నీటి పారుదల శాఖ, ఆర్ డబ్ల్యూఎస్ శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు. ప్రజలలో నీటి వినియోగం గురించి అవగాహన కల్పించడం కోసం ప్రచారరథం కేటాయించిన గ్రామాలలో తిరగడం జరుగుతుందని తెలిపారు. వాటర్ షెడ్ యాత్ర నిర్వహించే గ్రామాలలో నీటి వినియోగం పై ఫోటో ఎగ్జిబిషన్, మహిళ సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని, మొక్కలు నాటడం, ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## • కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించేలా చర్యలు తీసుకోవాలి • అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలోని హమాలీ కార్మిక సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని హమాలి కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సోమవారం తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కార్మిక క్షేత్రమైన పెద్దపల్లి జిల్లాలో వేల సంఖ్యలో హమాలీ కార్మికులు బరువులు బస్తాలు మోస్తూ పనికి తగ్గ వేతనం లభించక చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారని హమాలీ కార్మికులకు పని భద్రత లేదని, ఆయా గోడౌన్ ల యాజమాన్యాలు, హెచ్ఎంటి కాంట్రాక్టర్లు అరకోర వేతనాలు చెల్లిస్తూ హమాలీ కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తూ పనులు చక్కబెట్టుకుంటున్నారని, హక్కుల కోసం మాట్లాడితే పనుల నుండి తొలగిస్తూ బీహార్ వలస కార్మికులను రప్పించి స్థానిక హమాలీ కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా హమాలీ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న స్థానిక కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ కనీస సౌకర్యాలు కల్పించకుండానే బిల్లులు పాస్ చేసుకుంటూ లాభాలు గడిస్తున్న హెచ్ఎంటి కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని, బస్తా రేట్ విధానంలో తేడా లేకుండా రాష్ట్రవ్యాప్తంగా కామన్ రేట్ ప్రకటించాలని పేర్కొన్నారు. కార్మిక సమస్యలపై చర్చించుటకు సంబంధిత అధికారులు యూనియన్ ప్రతినిధులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మేనేజర్ ను కలిసి దాదాపు ఏడు సంవత్సరములుగా పెండింగ్లో ఉన్న పిడిఎస్ లారీ మామూళ్ల హెచ్చింపు గురించి కాంట్రాక్టర్ల గురించి తెలియజేయగా అందుకు వారు అనుకూలంగా స్పందించి ఈ నెలాఖరు వరకు కాంట్రాక్టర్లతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని, ఈ లోగా పిడిఎస్ బియ్యం లోడింగ్ రవాణా కై ఎలాంటి అంతరాయం కలుగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఏ. వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జంగా సంపత్ యాదవ్, కొమ్ము మధుకర్, కామ భూమన్న,బండారు రమేష్, గట్టయ్య, గాండ్ల సంపత్, కొమ్ము సందీప్ , వై తిరుపతి , పెద్ద బొంకూర్ రాజు, గోపి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం



**ముత్తారం.మార్చి.24.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలో పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు ఉన్నప్పటికీ వారితో పని చేయించేవారు లేరు. గ్రామాల్లోని వీదుల్లో చెత్తాచెదారం, మురుగు నీరు నిలిచి అలానే ఉండడం వలన ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నామని అన్నారు. వీదుల్లో చెత్తాచెదారం పెరుకుపోయింది. గ్రామాల్లోని ప్రత్యేక అధికారులు పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో నామమాత్రంగా పని చేస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో వీధి దీపాలు లేక చీకట్లో బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ తీరుపై ఆశా వర్కర్ల ఆగ్రహం





**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ ప్లాజా గేద్ వద్ద జిల్లా వ్యాప్తంగా హైదరాబాద్లోని ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయ ముట్టడికి వెళుతున్న ఆశావర్కర్లను ఆదివారం రాత్రే పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ.....అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం 18 వేల రూపాయల ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించి 50 లక్షల ఇన్సూరెన్స్ చేయించాలని, రూ. 50 వేలు మట్టి ఖర్చులు, ప్రమోషన్లు, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీటిని తక్షణమే అమలు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసనను తెలిపేందుకు హైదరాబాద్ వెళుతున్న తమను ఆదివారం రాత్రే పోలీసులు అడ్డుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఆశాలకు అనేక హామీలు ఇచ్చిందని కానీ ఇప్పుడు తమ సమస్యలను పట్టించుకోకపోగా తాము నిరసనను తెలిపేందుకు వెళుతుంటే ఎక్కడికక్కడ ఆశా వర్కర్లను అడ్డుకుంటూ అరెస్టులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టోల్ గేట్ వద్ద అడ్డుకుని అరెస్టు చేసిన వారిని వారి వారి పరిధిలోని పోలీస్ స్టేషన్ లకు తరలించినా ఇంకా మిగిలిన వారిని టీ, టిఫిన్ చేయడానికి పక్కన ఉన్న హెూటల్ కు కూడా వెళ్ళనివ్వకుండా కనీసం మూత్ర విసర్జన కూడా వెళ్ళనివ్వకుండా తమపై అక్కడ ఉన్న మహిళా పోలీసు సిబ్బంది ఆగ్రహానికి గురైయ్యారని తెలిపారు. ఇదేం చర్యలంటూ ప్రశ్నిస్తే ఎటూ వెళ్ళనివ్వకుండా చూసేందుకే ప్రభుత్వం మమ్మల్ని ఏర్పాటు చేసిందంటూ పోలీసులు ఆశాలతో వ్యవహరిస్తున్న తీరుపై ఆందోళన చెందుతూ ఎన్ని అడ్డంకులు వచ్చినా తమ సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఆపబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# టీబీ వ్యాధిపై అవగాహన ర్యాలీ




**ముత్తారం.మార్చి.24.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల వైద్యాధికారి అమరేందర్ రావ్ ఆధ్వర్యంలో ప్రపంచ టీబీ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మచ్చుపేట, ఖమ్మంపెల్లి సబ్ సెంటర్లలో టీబీ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరేందర్ రావ్ మాట్లాడుతూ టీబీ వ్యాధిపై ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందన్నారు. రెండు వారాలకు మించి దగ్గు తగ్గకుండా ఉన్నట్లయితే మండల ప్రాథమిక ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేసుకోవాలన్నారు. టీబి వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా చికిత్స పొంది ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అమరేందర్ రావు, ఆసుపత్రి సిబ్బంది, ఆశాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలి. టి.బి కో ఆర్డినేటర్ అశోక్**



కరీంనగర్ టౌన్, మార్చ్ 24(ది క్రైమ్ న్యూస్): నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్, యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ టీబీ డే కార్యక్రమాన్ని ట్రైబల్ డిగ్రీ కళాశాల లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిబి జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ హాజరై వరల్డ్ టీబి డే ని ఉద్దేశించి మాట్లాడారు. టీబీ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని,అనుమానం ఉన్న వారంతా టీబి పరీక్షచేయించుకోవాలన్నారు. ప్రాథమిక దశలోనే టీబీని గుర్తించి మందులు వాడితే సులభంగా నయమవుతుందన్నారు. ప్రభుత్వాసుపత్రి లోనూ టీబీ పరీక్ష అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికిటీబీతొందరగావ్యాపిస్తుందని,అందువల్ల సమతుల పోషకాహారం తీసుకోవాలని సూచించారు. టీబీ వ్యాధి పరీక్షలకు (ప్రైవేట్ ఆసుపత్రిలో రూ. 15 వేల వరకు ఖర్చు అవుతుందని,ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పరీక్ష ఉచితంగా చేయడంతో పాటు మందులు అందిస్తారని తెలిపారు. ప్రభుత్వం తరపున ప్రతి నెలా టీబీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న రూ. 500 పోషకాహారానికి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల కు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్,అధ్యాపకులు, యువశక్తి యూత్ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

# కరాటే టోర్నమెంట్‌కు ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఎంపిక



**ముత్తారం.మార్చి.24.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం దర్యాపూర్ ఆదర్శ పాఠశాలలో 2023-25 సంవత్సరంలో ఎంపీసీలో ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థిని మెట్టు హాసిని మలేషియన్ కరాటే టోర్నమెంట్ కు ఎంపిక అయింది. వచ్చే మే నెలలో 7 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు మలేషియాలో నిర్వహించే కరాటే పోటీలలో హాసిని పాల్గొననుంది. ఈ పోటీల్లో ఎంపికైనా హాసినిని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి పోటీలలో విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితురాలికి ఆర్థికంగా స్నేహితుల తోడు



**ముత్తారం.మార్చి.24.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు స్నేహితురాలికి ఆర్థికంగా తోడుగా నిలిచారు. తమతో చదువుకున్న చిన్ననాటి స్నేహితురాలు అరుణ అనారోగ్యంతో బాధపడు తుందన్న విషయం తెలుసుకున్న స్నేహితులు వెంటనే తనను కలిసేందుకు కరీంనగర్ లోని అన్నపూర్ణ అనాధాశ్రమానికి వెళ్లిఅరుణపరిస్థితిచూసిచలించిపోయారు. తనకు ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులంతా కలిసి రూ.30,000 లను తనకుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

## ఎన్ఓసి పత్రాలు గల్లంతు....
## దొరికితే సమాచారం ఇవ్వండి..!

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్‌కు చెందిన పత్రి రాములు అనే వ్యక్తి తన ట్రాక్టర్‌కు సంభందించిన ఎన్ఓసి పత్రాలు పోగొట్టుకుని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవడంతో పాటు మనో వేదనకు గురౌతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.గ్రామానికి చెందిన పత్రి రాములు తన భార్య కనకవ్వ పేరుతో ఉన్న టిఎస్ 02యుబి 6025 టిఎస్ 02 యూబి 6026 నెంబర్ గల ట్రాక్టర్ ట్రైలర్ కు సంబంధించిన ఎన్ఓసి పత్రాలు గత కొన్ని రోజులు క్రితం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇండుసిండ్ బ్యాంకుకు వెళ్ళి తిరిగి మల్లాపూర్ కు తన ద్విచక్ర వాహనం పై వస్తున్న క్రమంలో మార్గమధ్యంలో పోగొట్టుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాబట్టి ఎవరికైనా తమ ట్రాక్టర్ కు సంబంధించిన ఎన్ఓసి పత్రాలు దొరికిన యెడల దయతలచి 7680970514 7286040514 నెంబర్ల ద్వారా ఎన్ఓసి పత్రాల సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## ఊరగాయ నూనెను ఎప్పుడైనా ఇలా ట్రై చేశారా..
### ప్రయోజనాలు చూస్తే షాక్ అవుతారు..

వేసవి కాలం వచ్చిందంటే చాలు మన ఇండల్లో పెద్దవారు ఎప్పుడేప్పుడు ఊరగాయ పెట్టాలా అని తెగ తొందరపడుతుంటారు. అటువంటి ఊరగాయ పెట్టాడానికి కావలసిన పదార్థాలు సేకరించుకొని ప్రత్యేకంగా ఒక రోజు మొత్తం దానికే కేటాయిస్తుంటారు. సరే ఊరాగయ తయ్యారు చేయడం పుర్తి అయింది అనుకుందాం. ఒక్కోసారి ఈ ఊరగాయలో నూనె ఎక్కువ అవుతూ ఉండటంతో కొంతమంది తిరిగి వాడిన నూనెను ఉపయోగించడం ఇష్టంలేకనో, తెలియకనో వ్యర్థపదార్థం అనుకోని దానిని పడేస్తుంటారు. అలా పడేసే నూనెవల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో తెలిస్తే షాక్ అవుతారు. సన్ బర్న్.. ఎక్కువగా బయట ఎండలో తిరిగేవారు, సన్ లైట్?లో పనిచేసేవారు ఎంత సన్?స్క్రీన్ లోషన్స్ వాడినా కూడా సన్ బర్న్ సమస్యలతో బాధపడుతుంటారు. అలాంటి వారు ఒక కాటన్ బాల్ తీసుకుని అందులో ఈ ఊరగాయ నూనెను అద్ది సన్ బర్న్ అయిన చోట లేపనంగా పూస్తే మంచి ఫలితాలు ఉంటాయి. ఇలా తరచూ చేయడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. కీళ్ల నొప్పులు.. చాలా మంది వ్యాయమం చేసివచ్చిన తరువాత ఒక గ్లాసులో వెనిగర్?, తెనె, ఊరగాయ నూనె కలిపి సేవించడం వల్ల కండరాలలో నొప్పి, జాయింట్ పెయిన్స్, తిమ్మిరి సమస్యలకు ఇట్టే చెక్ పెట్టవచ్చు. గుండెల్లో మంట.. రోజు రాత్రి భోజనానికి ముందు ఒక స్పూన్ ఈ ఊరగాయ నూనెను తీసుకోవడం వల్ల గుండెల్లో మంటను, యాసిడ్ రిఫ్లెక్ట్?ను నిరోధించవచ్చు. బరువు తగ్గడం.. ఒక గ్లాస్‌లో ఊరగాయ నూనెతొ వెనిగర్?ను కలిపి మార్నింగ్ డ్రింక్?లా తీసుకోవడం ద్వారా జీర్ణ వ్యవస్థ బాగా పని చేసి బరువు తగ్గడంలో దోహదపడుతుంది. గొంతు నొప్పి.. మీరు గొంతు నొప్పి, జలుబు వంటి సమస్యలను అనుభవిస్తున్నప్పుడు ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనెను తీసుకోవాడం ద్వారా రసంలోని ఆమ్లాలు కాఫ్ సిరప్?లాగా పనిచేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు.. డయాబెటిస్ ఉన్నవారు ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనె రాత్రి భోజనానికి ముందు తీసుకోవాడం ద్వారా మీ బ్లడ్ షుగర్ సరైన స్థాయిలో నియంత్రింపజేయవచ్చు. హ్యాంగోవర్.. మద్యం తగిన తరువాత హ్యాంగోవర్ నుంచి విముక్తి కోసం ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనె సేవించాలి. ఇలా చేయడం వల్ల ఆ జ్యూస్‌లో ఉండే సోడియం పొటాషియం ఖనిజాలు చురుగ్గా పనిచేసి డీహైడ్రేట్ కు గురికాకుండా సహాయపడుతుంది.

## డార్క్ చాక్లెట్‌తో మీకు తెలియని ప్రయోజనాలు ఎన్నో..!

డార్క్ చాక్లెట్.. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఇప్పటికే అనేక అధ్యయనాలు వెల్లడించాయి. ఆరోగ్యంతో పాటు అందానికి కూడా డార్క్ చాక్లెట్ మేలు చేస్తుంది. డార్క్ చాక్లెట్ లో ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మన మెదడు పనితీరును, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. అంతేకాదు, డార్క్ చాక్లెట్లను తినడం వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. డార్క్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తగినంత మోతాదులో తినడం వల్ల ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్ కేలరీలతో నిండి ఉన్నప్పటికీ ఇది బరువు తగ్గడానికి అనుకూలంగా ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ లెవల్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్‌లో అధిక మొత్తంలో ఉండే మెగ్నీషియం రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. డయాబెటీస్ పేషెంట్లకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడతాయి. డార్క్ చాక్లెట్ ను తింటే ఆకలి కంట్రోల్ అవుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే థియో?బ్రోమిన్ శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. డార్క్ చాక్లెట్?లో ఉండే మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు శరీర నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ చాక్లెట్లను తింటే మన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలను కూడా తగ్గించుకోవచ్చు.

## తలనొప్పి ఇబ్బంది పెడుతుంటే..?
## ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!

కొంతమందికి శరీరం డీహైడ్రేట్ అయినప్పుడు తలనొప్పిని ఎదుర్కొంటారు. కాబట్టి నీళ్లు ఎక్కువగా తాగాలి. తలనొప్పికి ప్రధాన కారణాలలో ఒకటి డీహైడ్రేషన్. మీరు హైడ్రేటెడ్ గా ఉండటానికి, తలనొప్పిని నివారించడానికి రోజంతా తగినంత నీరు తాగాలని గుర్తించుకోండి. నుదిటికి లేదా మెడ వెనుక భాగంలో కూల్ కంప్రెస్‌ని అప్లై చేయడం వల్ల తలనొప్పి తీవ్రత తగ్గుతుంది. చల్లని అనుభూతి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. అసౌకర్యాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది నుదుటికి రక్త ప్రసరణను పెంచుతుంది.ఇది తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. వేసవిలో ఆహారం మార్చుకోండి. నీరు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి.శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఇది గొప్ప మార్గం. ప్రకాశవంతమైన లైట్లు, వేడి తలనొప్పిని పెంచుతుంది. కాబట్టి, విశ్రాంతి తీసుకోవడానికి నిశ్శబ్దమైన, చీకటి గదిలో విశ్రాంతి తీసుకోండి. లైట్లు డిమ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గుతుంది. లావెండర్ ఆయిల్ తలనొప్పి నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని కోసం, టిష్యూ పేపర్‌పై కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ పోసి, దాని సువాసనను పీల్చుకోండి. పిప్పరమింట్ ఆయిల్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడే కూలింగ్ గుణాలను కలిగి ఉంటుంది. సున్నితంగా, మీ నుదిటిపై కొన్ని చుక్కల పిప్పరమెంటు నూనెను మసాజ్ చేయడం వల్ల రిఫ్రెష్ అనుభూతిని అందిస్తుంది. నొప్పిని తగ్గిస్తుంది. అల్లం తలనొప్పి నుండి ఉపశమనం కలిగించే ఏకైక మసాలా. దీని కోసం, అల్లం రసం, నిమ్మరసం సమంగా కలుపుకుని తాగటం వల్ల కూడా వేడి కారణంగా తలెత్తిన తలనొప్పి తగ్గిపోతుంది.హెర్బల్ టీలు తాగడం వల్ల కూడా తలనొప్పిని నివారించవచ్చు.

# నియోజకవర్గంలోని పలు మండలాలకు నిధుల మంజూరు

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలోని మానకొండూర్, శంకరపట్నం, గన్నేరువరం మండలాల్లోని వివిధ గ్రామాల్లో పైపులైన్ నిర్మాణాలకు జిల్లా పరిషత్ సాదారణ నిధుల ద్వారా 71.40 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మానకొండూర్ మండలానికి 35.30 లక్షలు మంజూరు కాగా, ముంజంపల్లకి 8.30 లక్షలు, చెంజర్లకు 5 లక్షలు, గంగిపల్లి కి 9.50 లక్షలు, బంజేరుపల్లికి 4 లక్షలు, కొండపలకలకు 8.30 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. శంకరపట్నం మండలానికి 19.40 లక్షలు మంజూరు కాగా, అర్కండ్లకు 50వేలు, గద్దపాకకు లక్షా 50వేలు,కాచాపూర్ కు 2 లక్షలు, కేశవపట్నానికి 3 లక్షలు, కొత్తగట్టుకు 2 లక్షలు, లింగాపూర్ కు లక్షా 50వేలు, మెట్ పల్లికి 40వేలు, ముత్తారానికి లక్షా 50వేలు, రాజాపూర్ కు లక్షా 50వేలు, తాడికల్ కు 2.50 లక్షలు, చింతగుట్టకు లక్ష రూపాయలు కేటాయించినట్లు తెలిపారు.గన్నేరువరం మండలానికి 16.70 లక్షలు మంజూరు కాగా, పంతుల్ కొండాపూర్ కు 2లక్షలు, హన్మాజీపల్లికి 60వేలు, గునుకుల కొండాపూర్ కు 1లక్ష, మాదాపూర్ కు 1లక్ష, గన్నేరువరానికి 3.50 లక్షలు, చొక్కారావుపల్లికి 2 లక్షలు, సాంబయ్యపల్లికి 2 లక్షలు, చాకలివానిపల్లికి 2 లక్షలు, గుండ్లపల్లికి 2 లక్షలు కేటాయించినట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రకటనలో తెలిపారు.

# బడుగు, బలహీన వర్గాల ఆత్మబంధువు సీఎం

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు
- అంబేద్కర్ విగ్రహం నుండి దొంగల మైసమ్మ వరకు పాదయాత్ర







**శామీర్ పేట, మార్చ్ 24 (ది క్రైమ్ న్యూస్) :** బడుగు, బలహీన వర్గాల ఆత్మబంధువు సీఎం రేవంత్ రెడ్డి. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు సీఎం రేవంత్ రెడ్డితో సాధ్యమైంది. ఉమ్మడి శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీకి హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రెష్ యాదవ్. బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా సోమవారం మేడ్చల్ నియోజ కవర్గంలోని తూంకుంట మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం నుండి దొంగల మైసమ్మ వరకు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్ టీ ఏ) మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్, మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, శామీర్ పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాక్షి శంకర్ గౌడ్ అధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరై పలువురు నాయకులతో కలిసి తూంకుంట లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అక్కడ నుండి ర్యాలీ దొంగల మైసమ్మ వరకు చేపట్టి తెలంగాణ ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, రామాలయం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్లు ఎద్దు నగేష్ యాదవ్, దోసకాయల వెంకటేశ్, బాలా నర్సింహ, కృష్ణా రెడ్డి, కిషోర్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్, మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్, రామాలయం ధర్మకర్తలు నానిగళ్ళ హరిగోపాల్, తూంకుంట జగదీశ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తుంకి బిక్షపతి, రాజు, మున్సిపల్, మండలాల నాయకులు వేణుగోపాల్ రెడ్డి, జగన్నాథం, లక్ష్మా రెడ్డి, శంకర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, రాము, మల్లేష్ యాదవ్, రవీందర్ గౌడ్, వెంకటేశ్, మహేందర్ యాదవ్, రమేష్, శ్రీనివాస్, దుర్గయ్య, శంకర్, బిక్షపతి, బస్వా రెడ్డి, దామోదర్ రెడ్డి, బాబు, ఆంజనేయులు, ఆనంద్, మల్లేష్, బాలరాజు, భూపాల్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు కోమలత, నర్మద, నాగమణి,లత, యూత్ కాంగ్రెస్ నాయకులు శేశాంత్, మణిదీప్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, సతీష్, శ్రీకాంత్ రెడ్డి, రంజిత్, ప్రదీప్, వెంకటేశ్, భాను చందర్, భరత్, నరేష్, సాయి రాం, సాయి మనీష్, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఓబిసి సెల్, ఎస్సీ సెల్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పంటలకు బోనస్ అనే హామీ బోగస్ అయింది

## • మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్




**బెజ్జంకి (ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రంతో పాటు రాంసాగర్ కు చెందిన రైతులు కల్లూరి రమేష్, అడుకని రమేష్,అడుకని రవి, వడిజె కనకయ్య ల మక్క పంటలు అకాల వర్షానికి నేలకొరగగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ..... అకాల వర్షాలతో ప్రధానంగా వరి మొక్కజొన్న, మామిడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, పిడుగుపాటుకు పశువులు సైతం మృతి చెందాయన్నారు. గాగిల్లపూర్ లో రైతు శ్రీనివాస్ కు చెందిన గేదె చనిపోయిందని ప్రభుత్వం అతనిని ఆదుకోవాలని కోరారు.అకాల వర్షానికి చేతికొచ్చిన పంట దెబ్బతిని రైతు బాధల్లో ఉంటే ఎమ్మెల్యే నష్టపోయిన పంటలను పరిశీలించకుండా ప్రభుత్వం స్పందించడంలేదని తక్షణమే రైతులను ఆర్థికంగా ఆదుకొని,ఇన్ పుట్ సబ్సిడీ అందజేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అడుగడుగునా దగా చేస్తుందని ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రస్తావిస్తే కాంగ్రెస్ నాయకులు స్పందించిన పాపాన పోలేదని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరానికి రూ.10 వేల చొప్పున 11 విడతల్లో రూ.73 వేల కోట్లు రైతు బంధు ద్వారా రైతులకు సాయం చేసినట్లు గుర్తు చేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.7500ల రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి వానకాలం పంటకు రైతుల ఖాతాల్లో జమ చేయనేలేదని, రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.15వేల చొప్పున యాసంగి, వానకాలం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని అన్ని పంటలకు బోనస్ అనే ప్రభుత్వ హామీ బోగస్ అయిపోయిందని తక్షణమే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, ప్యాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్ యాదవ్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు ఎల శేఖర్ బాబు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వంగల నరేష్, నాయకులు గుబిరే మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రాగుల మహేష్, దేవస్థానం మాజీ చైర్మన్ బండారి రాములు, డైరెక్టర్ లు దొంతరవేణి ఓదెలు, తిప్పారపు మహేష్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఘనపురం తిరుపతి, జంగిటి శంకర్, కల్లూరి అజయ్, వాసీమల్ల రమేష్, ఎల రాజేందర్, సంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జున్ను తింటే ఆ వ్యాధులన్నీ మటాష్..

శాఖాహారంలో అత్యధిక పోషకాలు ఉండే వాటిల్లో జున్ను ఒకటి. పాలతో తయారుచేసే జున్నులోనో పోషకాలు చేపలు, మాంసంతో సమానంగా ఉంటాయి. అందుకే జున్నును ప్రోటీన్ 'పవర్‌హౌస్'గా పరిగణిస్తారు. అమెరికన్ ఫుడ్ డేటా సెంటర్ ప్రకారం.. 100 గ్రాముల చీజ్‌లో 21.43 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, కాల్షియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జున్ను తినడం వల్ల శరీరంలోని అనేక వ్యాధులు నయం అవుతాయట. అనేక వ్యాధులకు చీజ్ ఔషధంలా పని చేస్తుందని చెబుతున్నారు.లో ప్రచురించిన యూనివర్శిటీ హాస్పిటల్‌లోని పరిశోధకుల అధ్యయనం.. క్వాషియోర్కర్ వ్యాధికి ప్రోటీన్ లోపంగా కారణంగా పేర్కొంది. ఈ వ్యాధి కారణంగా శరీరం బక్కచిక్కిపోతుంది. ఇది అధిక బలహీనత, అలసట కలిగిస్తుంది. రోగి ఇటువంటి స్థితిలో జున్ను తింటే, త్వరగా కోలుకుంటాడని నిపుణులు అంటున్నారు. ఈ రోజుల్లో అధిక మంది ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. కాలేయ కణాలలో కొవ్వు పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. ఇది శరీరంలో ప్రోటీన్ లేకపోవడం వల్ల సంభవిస్తుంది. కాబట్టి ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి జున్ను తినవచ్చు. ప్రోటీన్ లోపం వల్ల ఎముకల బలం తగ్గుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది. ఆ తర్వాత క్రమంగా పగుళ్లకు దారితీస్తుంది. జున్నులో ప్రోటీన్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇన్ని ప్రయోనాలు ఉన్న జున్నును ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.

# బరువును తగ్గించడమే కాదు మెరిసే చర్మాన్ని అందించే అద్భుత పానీయం!





వేసవి తాపం నుండి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఇది ఒక అద్భుతమైన మార్గం బార్లీ నీళ్లు. అంతే కాదు దీనిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ఒక సహజమైన, రుచికరమైన , శక్తివంతమైన పానీయం ఇది. ఇది శతాబ్దాలుగా అనేక సంస్కృతులలో ఆరోగ్యకరమైన మరియు రిఫ్రెష్ పానీయంగా ఉపయోగించబడుతోంది. దీనిని ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు. శరీర డిటాక్స్‌కు సహాయపడుతుంది బార్లీ నీరులో పొటాషియం, మాంగనీస్, విటమిన్ %దీ% కాంప్లెక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కాలేయాన్ని శుద్ధి చేయడంతోపాటు మలినాలను బయటికి పంపించేందుకు సహాయపడతాయి. శరీరంలోని విషపదార్థాలను బయటికి పంపి, కొత్త ఒగ్రని అందిస్తుంది. అంతే కాకుండా ఈ నీరు ఆమ్లత్వాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. పొటాషియం , మగ్నీషియం పేగుల్లో మంచి బ్యాక్టీరియాను పెంచి, అజీర్ణం, మలబద్ధకం సమస్యలను తగ్గిస్తాయి. ఇది అల్సర్, గ్యాస్ ట్రబుల్ ఉన్నవారికి మంచి ఔషధంగా పని చేస్తుంది. బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది బార్లీ నీరులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది పెట్టుని ఎక్కువ సేపు నిండుగా ఉంచుతుంది. ఆకలి నియంత్రణకు సహాయపడుతుంది, ఫలితంగా అధిక భోజనం చేయకుండా ఉంటుంది. కొవ్వు కరుగుదల త్వరగా జరిగేలా సహాయపడుతుంది. అంతే కాకుండా బార్లీ నీరు సహజమైన డయూరేటిక్ (మూత్ర విసర్జనను పెంచే పదార్థం) గా పనిచేస్తుంది. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు తగ్గించడంలో సహాయపడుతుంది. కిడ్నీ స్టోన్స్ రూపాన్ని అడ్డుకోవడానికి బార్లీ నీరు మంచి సహాయకారి. గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తుంది బార్లీ నీరులో బీటా-గ్లూకాన్ అనే ఫైబర్ ఉంది, ఇది కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించడంలో సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్‌ను తగ్గించి, హృదయ సంబంధిత వ్యాధులను నివారించగలదు. రక్తపోటును నియంత్రించడంతోపాటు, గుండెకు కావలసిన పోషకాలను అందిస్తుంది. గర్భిణీ స్త్రీలకు హార్మోన్లను బ్యాలెన్స్ చేయడంలో సహాయపడుతుంది. గర్భధారణ సమయంలో ఉబ్బసం సమస్యలను తగ్గిస్తుంది. చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది బార్లీ నీరులో యాంటీఆక్సిడెంట్లు, సెలెనియం ఉన్నాయి. ఇవి చర్మ కాంతిని మెరుగుపరిచి, వృద్ధాప్య లక్షణాలను తగ్గిస్తాయి. నిత్యం బార్లీ నీరు తాగడం వల్ల చర్మం మృదువుగా, తేలికగా ఉంటుంది. మొటిమలు, చర్మంలోని మృతకణాలు తొలగడానికి సహాయపడుతుంది. అటు బార్లీ నీరులో ఉన్న ఫైబర్ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, కాలన్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించగలదు. ఇది పేగుల కదలికలను మెరుగుపరిచి, మలబద్ధకాన్ని నివారిస్తుంది. బ్లడ్ షుగర్ నియంత్రణ బార్లీ నీరు రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రించి, డయాబెటిస్ ఉన్నవారికి బాగా ఉపయోగపడుతుంది. బీటా-గ్లూకాన్ అనే ఫైబర్ ఇన్సులిన్ రెసిస్టెన్స్ తగ్గించి రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించగలదు. బార్లీ నీరులో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎముకలను బలంగా ఉంచడానికి సహాయపడతాయి.



## సమ్మర్ లో ఈజీగా బరువు తగ్గడానికి జస్ట్ ఇలా చేస్తే సరిపోతుందట..సన్నగా నాజూగ్గా అయిపోతారు!

ప్రస్తుతం మారిన జీవనశైలి, ఆహార అలవాట్ల కారణంగా చాలామంది బరువు పెరిగే సమస్యలతో బాధపడుతున్నారు. బరువు పెరగడం కారణంగా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే బరువు తగ్గడానికి డైటింగం, వ్యాయమం వంటి దినచర్యలను అనుసరిస్తున్నారు కొంతమంది. అయితే బరువు పెరగడం ఈజీనే కానీ తగ్గడం అంత తేలిక కాదు. ఒక్కసారి బరువు పెరిగారు అంటే దాన్ని తగ్గించాలంటే చాలానే శ్రమించాలి. అనేక కఠిన నియమాలను ఫాలో అవుతూ ఉండాలి. అధిక బరువు కారణంగా కొంతమంది సమాజంలో అవమానాలకు కూడా గురవుతున్నారు. కొందరికి అయితే బరువు కారణంగా పెళ్లిళ్లు అవడం కూడా కష్టంగా ఉంది. ప్రస్తుతం సమ్మర్ సీజన్ వచ్చేసింది. వేసవి కాలంలో బరువు తగ్గడం కొంచెం సులభం అవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం వేసవి కాలంలో మీ అధిక బరువును తగ్గించుకోవడానికి సరైన పద్ధతిని అనుసరించడం ముఖ్యం. ఈ సమయంలో శరీరాన్ని వీలైనంత హైడ్రేటెడ్ గా ఉంచాలని నిపుణులు తెలిపారు. మీరు తక్కువ నీరు తాగుతుంటే నెమ్మదిగా తగినంత నీరు త్రాగడం ప్రారంభించాలని సూచించారు. వేసవి కాలంలో ఎక్కువ నూనె పదార్థాలు తినకుండా ఉండాలని సూచించారు. బరువు తగ్గడానికి ప్రయత్నించేటప్పుడు విటమిన్లు, ఖనిజాలు కలిగిన ఆహారాన్ని తినాలని తెలిపారు. సులభంగా జీర్ణమయ్యే ఆహారాలు బరువు తగ్గడానికి చాలా సహాయపడతాయి. వేసవి కాలంలో దోసకాయలు, టమోటాలు, పుచ్చకాయ వంటి హైడ్రేటింగ్ ఆహారాలను చేర్చాలని చెప్పారు. గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్లు బరువు తగ్గడానికి సహాయపడతాయి. జీవక్రియను వేగవంతం చేయడమే కాకుండా శరీరం నుండి అదనపు కొవ్వును కాల్చడంలో కూడా ఇది సహాయపడుతుంది. ముఖ్యంగా ఉదయం పూట రెండు నుండి మూడు కప్పుల గ్రీన్ టీ తాగడం అలవాటు చేసుకోవడం మంచిదని నిపుణులు తెలిపారు. గ్రీన్ టీతో పాటు, మీరు హెర్బల్ టీ కూడా తాగవచ్చుని సూచించారు. వేసవి కాలంలో మీ ఆహారంలో ఫైబర్, ప్రోబయోటిక్స్ చేర్చుకోండి. మీరు ప్రతిరోజూ పెరుగు, పండ్లు, సలాడ్లు, తృణధాన్యాలు తినాలని నిపుణులు సూచిస్తున్నారు. ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది దీంతో అతిగా తినకుండా మిమ్మల్ని నిరోధిస్తుంది. ప్రోబయోటిక్స్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి, శరీర జీవక్రియను పెంచుతాయి, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాక్కేండా ప్రతిరోజూ క్రమంతప్పకుండా ఎక్సర్ సైజ్ లేదా వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మీరు ఉదయం లేదా సాయంత్రం సమయాల్లో వ్యాయామం చేయవచ్చు. మీరు వ్యాయామం చేయలేకపోతే కనీసం అరగంట పాటు వాకింగ్ అయినా చేయాలని తెలిపారు. నడకతో కేలరీలను బర్న్ అవుతాయని, కండరాలను బలపరుస్తుందని నిపుణులు తెలిపారు.

## ఫేస్ మాస్క్‌గా పసుపును వాడుతున్నారా.. అయితే ఒక్కసారి ఇవి తెలుసుకోండి!

పసుపు... ఇది కేవలం వంటగదిలో సుగంధ ద్రవ్యం మాత్రమే కాదు, ఇది సహజ వైద్యంలో ఒక అద్భుతమైన నిధి. తరతరాలుగా భారతీయ సంస్కృతిలో, పసుపును దాని వైద్య , సౌందర్య ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా ముఖానికి పసుపు రాయడం అనేది ఒక సాంప్రదాయ పద్ధతి, దీని వెనుక అనేక ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి. పసుపులో కర్కుమిన్ అనే ఒక శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది. ఇది పసుపు రంగుకు కారణం , ఆరోగ్య ప్రయోజనాలకు మూలం. కర్కుమిన్ ఒక అద్భుతమైన యాంటీఆక్సిడెంట్ , యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంది. ఈ లక్షణాలే చర్మానికి , శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. మొటిమలు, మచ్చలకు స్వస్తి: పసుపులోని యాంటీ బాక్టీరియల్ , యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మొటిమలు, వాటి తాలూకు మచ్చలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఇది చర్మ రంధ్రాలను శుభ్రం చేసి, బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తుంది, తద్వారా మొటిమలు రాకుండా చేస్తుంది. ఇప్పటికే ఉన్న మొటిమల వాపును తగ్గించి, వాటిని త్వరగా మానిపోయేలా చేస్తుంది. చర్మం కాంతివంతంగా, యవ్వనంగా: పసుపు ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఇది ఫ్రీ రాడికల్స్ వల్ల చర్మానికి జరిగే నష్టాన్ని నివారిస్తుంది. ఫ్రీ రాడికల్స్ చర్మ కణాలను దెబ్బతీసి, వృద్ధాప్య ఛాయలను త్వరగా వచ్చేలా చేస్తాయి. పసుపు ఈ ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, చర్మాన్ని యవ్వనంగా, కాంతివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. చర్మంపై ముడతలు, గీతలు, వయసు మచ్చలు వంటి వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో పసుపు సమర్థవంతంగా పనిచేస్తుంది. చర్మం రంగును మెరుగుపరుస్తుంది: పసుపు చర్మం రంగును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మెలనిన్ ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇది చర్మానికి రంగును ఇచ్చే వర్ణద్రవ్యం. అధిక మెలనిన్ ఉత్పత్తి వల్ల చర్మంపై నల్ల మచ్చలు, పిగ్మెంటేషన్ ఏర్పడతాయి. పసుపు మెలనిన్ ఉత్పత్తిని సమతుల్యం చేసి, చర్మాన్ని సమాన రంగులో, ప్రకాశవంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. గాయాలు, మచ్చలు త్వరగా నయం: పసుపులోని యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు గాయాలు, చిన్న కోతలు, కాలిన గాయాలు త్వరగా నయం కావడానికి సహాయపడతాయి. ఇది చర్మ కణాల పునరుత్పత్తిని ప్రోత్సహిస్తుంది, తద్వారా గాయాలు త్వరగా మానిపోతాయి, మచ్చలు ఏర్పడకుండా చేస్తుంది. చర్మ వ్యాధులకు ఉపశమనం: పసుపు చర్మ సంబంధిత సమస్యలైన తామర (ఎగ్జిమా), సోరియాసిస్ వంటి వాటి లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఈ వ్యాధుల వల్ల కలిగే దురద, ఎరుపు, వాపు వంటి లక్షణాల నుండి ఉపశమనం కలిగిస్తాయి. సూర్యరశ్మి నుంచి రక్షణ: సూర్యరశ్మిలోని హానికరమైన %ఖఎ% కిరణాలు చర్మానికి తీవ్ర నష్టం కలిగిస్తాయి. పసుపులో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఈ %ఖఎ% కిరణాల వల్ల కలిగే నష్టం నుండి చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయి. ఇది సన్‌బర్న్, చర్మం నల్లబడటం మరియు చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మం తేమగా ఉండటానికి: పసుపు చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయప దుతుంది. ఇది చర్మ కణాల మధ్య తేమను నిలుపుకోవడానికి సహాయపడు తుంది, పసుపును వివిధ రకాల ఫేస్ మాస్క్‌లలో ఉపయోగించవచ్చు. శనగపిండి, పెరుగు, తేనె, పాలు వంటి వాటితో కలిపి ఫేస్ మాస్క్‌గా వేసుకోవచ్చు. మొటిమలు, గాయాలు వంటి వాటిపై పసుపు పేస్ట్‌ను నేరుగా రాయవచ్చు. పసుపు పొడిని నీటితో లేదా రోజ్ వాటర్‌తో కలిపి పేస్ట్‌లా తయారు చేసి ప్రభావిత ప్రాంతంపై రాయాలి. పసుపు నూనెను చర్మంపై మసాజ్ చేయడానికి ఉపయోగించవచ్చు.

## ప్రపంచంలో అత్యంత ఖరీదైన పండు ఏదో తెలుసా..?

పండ్లు మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. అవి విటమిన్లు, ఖనిజాలు, మరియు ఫైబర్ వంటి అవసరమైన పోషకాలను అందిస్తాయి, ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. మార్కెట్‌లో చాలా రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయనే విషయం తెలిసిందే. అయితే ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పండుగా యుబారి కింగ్ మెలోన్ నిలిచింది. ఈ పండు జపాన్‌లో మాత్రమే దొరుకుతోంది. యుబారి కింగ్ పుచ్చకాయ జపాన్ లోని హొక్కైడో ద్వీపంలోని యుబారిలో పండించే ఒక రకమైన పుచ్చకాయ. ఇది దాని తీపి రుచి, పరిపూర్ణ ఆకారం మరియు అధిక ధరకు ప్రసిద్ధి చెందింది.

### యుబారి కింగ్ మెలోన్ ప్రత్యేకతలు

యుబారి కింగ్ పుచ్చకాయలు గుండ్రంగా మరియు నునుపైన చర్మంతో ఉంటాయి.లోపల గుజ్జు నారింజ రంగులో మరియు చాలా తీపిగా ఉంటుంది.దీని వాసన కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది.ఈ పండును చుగెన్ (జపాన్ లో బహుమతులు ఇచ్చే సంప్రదాయం) సందర్భంగా బహుమతిగా ఇస్తారు.ఈ పుచ్చకాయ యొక్క ప్రత్యేకత ఏమిటంటే దీనిని చాలా జాగ్రత్తగా పెంచుతారు. ప్రతిరోజు ఈ పండును శుభ్రం చేస్తారు.ఈ పుచ్చకాయలు 1.5 నుండి 2 కిలోల బరువు వరకు ఉంటాయి. యుబారి కింగ్ పుచ్చకాయను కంటాలౌప్ మరియు బర్ఫిస్ స్పైసీ కంటాలౌప్ అనే రెండు రకాల పుచ్చకాయల మిశ్రమం ద్వారా తయారు చేస్తారు.ఈ యుబారి పుచ్చకాయలు జూన్ నుండి ఆగష్టు మొదటి వారం వరకు మాత్రమే దొరుకుతాయి.2018 సంవత్సరంలో రెండు యుబారి కింగ్ పుచ్చకాయలు 3.2 మిలియన్ జపనీస్ యెన్లకు అమ్ముడయ్యాయి.2019లో ఒక జత యుబారి కింగ్ మెలోన్ 46,500 డాలర్లకు (సుమారు 35 లక్షల రూపాయలు) అమ్ముడయ్యింది. ఇవే కాకుండా ప్రపంచంలో ఖరీదైన పండ్ల జాబితాలో మియాజాకి మామిడి, రూబీ రోమన్ ద్రాక్ష, డెన్సుకే పుచ్చకాయ వంటివి ఉన్నాయి.



# మార్కెట్

## కష్టాల్లో ఐటీ పరిశ్రమ.. వృద్ధి అవకాశాలు అంతంత మాత్రమే


### ప్రతికూలంగా అంతర్జాతీయ మార్కెట్

బెంగళూరు : భారతీయ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) కంపెనీలకు వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) కష్టాలేనన్న అభిప్రాయాలు పరిశ్రమ విశ్లేషకుల నుంచి గట్టిగా వినిపిస్తున్నాయి. నిజానికి ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా పేలవమైన ప్రదర్శనను ఇచ్చిన రంగాల్లో ఐటీ రంగం కూడా ఒకటిగా ఉన్నది. ఈ క్రమం లో ఇండస్ట్రీ అనలిస్టుల అంచనాలు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటుండగా, ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ యాక్సెంచర్ త్రైమాసిక నివేదిక కూడా ఆ అంచనాలకు బలం చేకూరుస్తున్నది. తాజాగా విడుదలైన ఈ రిపోర్టులో ఐటీ కంపెనీల కస్టమర్లు వ్యయ నియంత్రణ దిశగా వెళ్తున్నారని, దీంతో మున్ముందు ఐటీ ప్రాజెక్టులకు డిమాండ్ అంతంతేనని యాక్సెంచర్ పేర్కొన్నది మరి.

అమెరికాలో ఆగమాగం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెద్దన్నగా భావించే అగ్రరాజ్యం అమెరికాలో ఇప్పుడు గందరగోళ పరిస్థితులే నెలకొన్నాయి. ఎన్నో అంచనాల నడుమ అధ్యక్ష పీఠం ఎక్కిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలే ఇందుకు కారణమన్న అభిప్రాయాలు అంతటా వినిపిస్తుండటం గమనార్హం. ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలకు పట్టుబడుతున్న ట్రంప్.. అందుకు డెడ్‌లైన్ కూడా పెట్టుకున్నారు. వచ్చే నెల నుంచి భారత్, చైనాసహా ఐరోపా, ఇతర దేశాలపై అధిక సుంకాలుంటాయని ఇప్పటికే తెగేసి చెప్పిన విషయం తెలిసిందే. కానీ ఇది అమెరికా జీడీపీలో మందగమనానికి దారితీస్తున్నది. ట్రంప్ చర్యలతో అమెరికాలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తుల ధరలు పెరుగుతాయన్న గుబులు అక్కడివారిలో పట్టుకున్నది. ఈ పరిణామం మార్కెట్‌లో కొనుగోలు శక్తిని బలహీనపరుస్తుండగా.. కంపెనీల పెట్టుబడులు, ఖర్చులనూ పునరాలోచనలో పడేస్తున్నది. భారతీయ ఐటీ కంపెనీల ఆదాయంలో మెజారిటీ వాటా అమెరికా మార్కెట్ నుంచే వస్తుందన్న సంగతి విదితమే. దీంతో అక్కడి క్లయింట్లు తమ బడ్జెట్‌ను తగ్గిస్తుండటం.. ఇండియన్ ఐటీ సంస్థల కొత్త ప్రాజెక్టులను దెబ్బతీస్తున్నది. యాక్సెంచర్ తాజా నివేదికలోనూ ఇవే సంకేతాలున్నాయి.

## దలాల్‌స్ట్రీట్‌లో రంకేసిన బుల్..! సెన్సెక్స్ 1000 పాయింట్లు జంప్..!



దేశీయ స్టాక్ మార్కెట్లలో లాభాల జోరు కొనసాగుతున్నది. వరుసగా ఆరో రోజు మార్కెట్లు లాభాల ర్యాలీ కొనసాగింది. ఫైనాన్సియల్, బ్యాంకింగ్ రంగాల్లో స్టాక్స్ పెరుగుల కారణంగా సూచీలు భారీగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ సానుకూల పవనాలకు తోడు.. విదేశీ పెట్టుబడులు కొనసాగుతుండడంతో పాటు బ్లూ-చిప్ స్టాక్స్ కొనుగోళ్ల కారణంగా మార్కెట్లు లాభాలను నమోదు చేశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. సోమవారం ఉదయం 77,456.27 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత సెన్సెక్స్ చివరి వరకు అదే జోష్‌లో కొనసాగాయి. ఈ క్రమంలోనే ఇంట్రాడేలో 77,179.35 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 78,107.23 పాయింట్లకు పెరిగింది. చివరకు 1,078.87 పాయింట్లు పెరిగి.. 77,984.38 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 307.95 పాయింట్లు పెరిగి 23,658.35 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,371 షేర్లు లాభపడ్డాయి. 1,602 షేర్లు నష్టపోగా.. మరో 153 షేర్లు మారలేదు. బ్యాంక్, క్యాపిటల్ గూడ్స్, ఐటీ, ఆయిల్, గ్యాస్, పవర్, రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంక్ తదితర రంగాలకు చెందిన సూచీలు ఒకటి నుంచి మూడుశాతం వరకు పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతానికిపైగా వృద్ధిని నమోదు చేశాయి. నిఫ్టీలో కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎన్‌టీపీసీ, ఎస్‌బీఐ, పవర్ గ్రిడ్ కార్ప్, టెక్ మహీంద్ర భారీగా లాభపడ్డాయి. అయితే ఎంఅండ్ఎం, టైటాన్ కంపెనీ, ఇండస్ఇండ్ బ్యాంక్, ట్రెంట్, భారతి ఎయిర్‌టెల్ నష్టపోయాయి.

## విమానయాన సంస్థలకు డీజీసీఏ కీలక ఆదేశాలు..

### టికెట్ బుకింగ్ సమయంలోనే ప్రయాణికులకు ఆ సమాచారం..!




విమానయాన సంస్థలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్స్ పలు మార్గదర్శకాలను జారీ చేసింది. విమానయాన సంస్థలకు కస్టమర్స్ హక్కులు, నియమ నిబంధనలకు అవగాహన కల్పించాలని ఆదేశించింది. టికెట్ బుక్ చేసుకున్న తర్వాత.. అందుబాటులో ఉన్న ప్రయాణికుల చార్టర్ ఆన్‌లైన్ లింక్‌ను ప్రయాణికుడికి ఎస్ఎంఎస్, వాట్సాప్ ద్వారా పంపాలని డీజీసీఏ అన్ని విమానయాన సంస్థలకు సూచించింది. ఇకపై ప్రయాణికులు విమాన టికెట్స్‌ను బుక్ చేసుకున్న సమయంలోనే వారి హక్కులు, సౌకర్యాలకు సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకునే వీలు కలుగనున్నది. డీజీసీఏ ఆదేశాల ప్రకారం.. అన్ని విమానయాన సంస్థలు టికెట్లను బుక్ చేసుకున్న తర్వాత ప్రయాణికులకు ఆన్‌లైన్ లింక్ ద్వారా తమ హక్కుల గురించి తెలియజేయాల్సి ఉంటుంది. ఈ లింక్‌లో ప్రయాణికుల హక్కులు, నియమాలు, ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన పూర్తి సమాచారం ఉండనున్నది. తద్వారా ప్రయాణికులు ఏదైనా సమస్యను సులభంగా పరిష్కరించుకునే అవకాశంతో పాటు విమాన ప్రయాణ సమయంలో పొందే హక్కుల గురించి స్పష్టమైన సమాచారం లభించనుంది. ఎందుకంటే సాధారణంగా ప్రయాణీకులు విమానాల రద్దు, బోర్డింగ్ తిరస్కరణ, బ్యాగేజ్ మిస్సింగ్, బ్యాగేజ్ మిస్సింగ్ లాస్ సమయాల్లో సమస్యలు ఎదుర్కొంటారు. చాలా మంది ప్రయాణికులకు ఆయా పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియని పరిస్థితి ఎదురవుతుంది. ఈ క్రమంలో తాజాగా డీజీసీఏ ఆదేశాలతో స్పష్టమైన సమాచారంతో పాటు ఫిర్యాదులను సైతం పరిష్కరించుకునే అవకాశం కలుగనున్నది. డీజీసీఏ ఆదేశాలతో విమానయాన సంస్థలు సమాచారాన్ని ఎయిర్‌లైన్ వెబ్‌సైట్‌తో పాటు టికెట్‌లో ప్రముఖంగా అందుబాటులో ఉంచాలి. విమానం ఆలస్యం, విమానం రద్దు విషయంలో పరిహారం, బ్యాగేజీకి సంబంధించిన రూల్స్, ఇతర ముఖ్యమైన సమాచారం గురించి సమాచారం సులభంగా దొరనున్నది. డీజీసీఏ ఆదేశాల నేపథ్యంలో విమానయాన కంపెనీలు మార్పులు చేస్తున్నాయి. విమానయాన సంస్థ స్పైస్‌జెట్ ఇప్పటికే ఈ ప్రక్రియను అమలులోకి తీసుకువచ్చింది. టికెట్ బుకింగ్‌తో పాటు ప్రయాణీకుల హక్కుల గురించి సమాచారాన్ని పంపుతున్నది. ఇండిగో సైతం త్వరలోనే ఈ ప్రక్రియను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది.

# రూ.5258.68 కోట్లతో టిటిడి వార్షిక బడ్జెట్

**ఇతరదేశాల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణం**

**ఇందుకోసం టిటిడి కొత్తగా ట్రస్ట్ ఏర్పాటు**

**టిటిడిలో అన్యమత ఉద్యోగుల తొలగింపు**

**టిటిడి పాలకమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు**




తిరుమల : 2025-26వ సంవత్సరం వార్షిక బడ్జెట్‌ను రూ.5258.68 కోట్లతో టిటిడి పాలకమండలి ఆమోదించింది. పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలనుటీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాకు వెల్లడించారు. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి వేరేచోట భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. అలిపిరి వద్ద ఉన్న 35.24 ఎకరాలతో పాటు- 15ఎకరాల టూరిజం భూమిని టీటీడీ స్వాధీనం చేసుకొని.. ప్రత్యామ్నాయంగా 50ఎకరాల భూమిని మరో ప్రదేశంలో ప్రభుత్వానికి కేటాయిస్తామని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామని నాయుడు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సోమవారం చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశం అయింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శ్రీవాణి ట్రస్టుతో పాటు నూతనంగా ఏర్పాటు చేయబోయే మరో ట్రస్టు ద్వారా వచ్చే విరాళాలతో ఈ ఆలయాలను నిర్మిస్తామని అన్నారు. శ్రీవారి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేకంగా కమిటీని నియమిస్తున్నామని చెప్పారు. శ్రీవారి ఆస్తులకు సంబంధించి న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగస్తులను తొలగిస్తామని ప్రకటించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలరాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తామని, ఇందుకు ఇప్పటికే పలువురు సీఎంలు ఆలయ నిర్మాణాలకు ఆమోదం తెలిపారని గుర్తుచేశారు. ఏపీలో పలు చోట్ల నిలిచిపోయిన దేవాలయాలను పునర్ నిర్మించాలని ఈ సమావేశంలో నిర్ణయించామని నాయుడు వెల్లడించారు. పోటు కార్మికులకు జీఎస్టీ భారం లేకుండా జీతం రూ.43 వేలు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామని అన్నారు. సైన్స్ సిటీకి కేటాయించిన 20 ఎకరాల స్థలాలను రద్దు చేశామన్నారు. ఉద్యోగులకు మూడు నెలలకు ఒక్కసారి సుపథం ద్వారా దర్శనం కల్పిస్తామని ప్రకటించారు. లైసెన్స్ లేని హ్యాకర్ల నిర్మూలనకు రెవెన్యూ, విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉద్యోగుల నేమ్ బ్యాడ్జ్‌లు ఏర్పాటుపై అధ్యయనం చేశామని తెలిపారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు గతంలో మాదిరిగానే ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని సూచించామని చెప్పారు. తిరుపతి గంగమ్మ, తలకోన, కర్నూల్ జిల్లాలో బుగ్గ, అనకాపల్లిలోని ఉపమాక, ధర్మవరం, తెలంగాణలోని కొడంగల్, సికింద్రాబాద్, కరీంనగర్‌లలో నూతనంగా ఆలయాలు నిర్మిస్తున్నామని ప్రకటించారు. 180 మంది కాంట్రాక్టు లెక్చరర్‌లకు జీత భత్యాల పెంపుపై కమిటీ వేశామని చెప్పారు. వికలాంగులు, వృద్ధులకు ఆఫ్‌లైన్‌లో టికెట్స్ జారీపై కమిటీ వేశామని అన్నారు. పాత ఆగమ సలహా మండలిని రద్దు చేశామని.. త్వరలోనే నూతన కమిటీని నియమిస్తామని స్పష్టం చేశారు. శ్రీనివాసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేశామని అన్నారు. గూగుల్ సంస్థ ద్వారా తిరుమల కార్యకలాపాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తున్నట్లు బీఆర్ నాయుడు పేర్కొన్నారు. సమావేశంలో ఇవో, జెఇవో తదితరులతో పాటు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# అమెరికాలో తెలుగు యువకుడి దారుణం

## ఉద్యోగం పోవడంతో యువకుడి ఆత్మహత్య

విజయవాడ :అమెరికాలో ఉంటూ ఉద్యోగం పోయిందనే బాధతో, ఆర్థిక ఇబ్బందులతో ఓ తెలుగు యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని మృతదేహాన్ని స్వదేశంకు తీసుకువచ్చేందుకు విరాళాలు కావాలని అతని సోదరుడు పెట్టిన పోస్టుతో ఈ విషయం బయటకు వచ్చింది. కృష్ణ జిల్లా గుడివాడ రూరల్ దొండపాడుకు చెందిన అభిషేక్ కొల్లి, అతని సొందరుడు అరవింద్‌తో కలిసి పదేళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడ ఉద్యోగం చేస్తున్నారు. ఏడాది కిందట అతనికి వివాహం జరిగింది. భార్యతో కలిసి అరిజోనా రాష్ట్రం ఫీనిక్స్‌లో ఉంటున్నాడు. అయితే ఇటీవల కాలంలో అభిషేక్ ఉద్యోగం పోయింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. ఆ ఇబ్బందులు తట్టుకోలేక.. డిప్రెషన్‌లోకి వెళ్లిన అతను శనివారం ఇంటి నుంచి వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు. దీంతో అభిషేక్ భార్య ఆందోళన చెంది.. చుట్టుపక్కల వాళ్లకు సమాచారం ఇచ్చింది. దీంతో అంతా కలిసి గాలించారు. ఈ క్రమంలో పోలీసులు ఫిర్యాదు చేయడంతో వాళ్లు, వాలంటీర్లతో చుట్టుపక్కల అంతా గాలించారు. చివరకు అభిషేక్ మరణాన్ని అతని సోదరుడు అరవింద్ ధృవీకరించాడు. తన సోదరుడు అభిషేక్ మృతదేహాన్ని ఇండియా తీసుకుపోయేందుకు అరవింద్ గో ఫండ్ మీలో విరాళాలు సేకరిస్తున్నాడు.

# అమరావతిలో జార్జియా వర్సిటీ

## రాష్ట్రప్రభుత్వంతో కీలక ఒప్పందం

అమరావతి : అమెరికాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ జార్జియా నేషనల్ యూనివర్సిటీ అమరావతిలో కాలుమోపనుంది. ఇక్కడి విద్యార్థులకు అమెరికా తరహా ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం ఈ మేరకు జార్జియాతో ఒప్పంద చేసుకుంది.ఈ మేరకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది. ఉండవల్లిలోని నివాసంలో జరిగిన కార్యక్రమంలో జీఎన్‌యూ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం అమరావతిలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ- స్థాపించడానికి జీఎన్‌యూ సుమారు రూ.1,300 కోట్లు- పెట్టుబడి పెట్టనుంది. ఈ ఒప్పందంతో 500 మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో అమరావతిలో ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ ముందుకొచ్చింది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. జీఎన్‌యూతో ఒప్పందం రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందన్నారు. విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్య ప్రమాణాలను మెరుగుపర్చడం, గ్లోబల్ ఎక్స్‌పోజర్, పాఠ్యాంశాలను మెరుగుపర్చడం, అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడం, పరిశోధన, నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యమని లోకేశ్ వెల్లడించారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన టెక్నాలజీ, బిజినెస్, హెల్త్ కేర్ రంగాల్లో విద్యార్థులకు జీఎన్‌యూ నైపుణ్యాలను అందిస్తుందన్నారు.

# అవినీతిలో తేలియాడి నీతి వాక్యాలా

## మాజీమంత్రి విడుదల రజనిపై ప్రత్తిపాటి ఆగ్రహం

పల్నాడు : అవినీతి మంత్రిగా ముద్ర వేయించుకున్న మాజీమంత్రివిడుదల రజనీ, ఈ రోజు నీతులు చెబితే ప్రజలు నమ్ముతారా అని తెలుగుదేశం చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. తప్పు చేయనప్పుడు ఉలికిపాటు ఎందుకని ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కేసులు పెట్టిన వారిని తిరిగి డబ్బులిస్తామని ఎందుకు బతిమాలుకుంటున్నారని ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. చేసిన తప్పులు కడుక్కోవడానికి జీవితం సరిపోదు, సొంతపార్టీ వారే ఇంకా క్యూలో ఉన్నారని తెలిపారు. ఆమె నీతి వాక్యాలను నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని విడదల రజనీకి ప్రత్తిపాటి పుల్లారావు కౌంటర్ ఇచ్చారు. సోమవారం ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడారు. అధికార గర్వంతో చేయాల్సిన అరాచకాలు, దుర్మార్గాలు చేసి, ఇప్పుడు సానుభూతి పొందే ప్రయత్నాలు చేస్తే ఎలా అని నిలదీశారు. నిజాయితీ పరుడైన ఎంపీపై మైకుల ముందు ప్రేలాపనలు పేలితే సరిపోతుందా అని ప్రశ్నించారు. అవినీతి చేయకుంటే రాయబారాలు ఎందుకు చేస్తున్నారని అన్నారు. తనవద్దకు మనుషులను పంపారని ఎంపీ చెప్పలేదా అని ప్రశ్నించారు. వారు చేసిన దోపిడీని సహించలేక సొంతపార్టీ నేతలు ఏపీ హైకోర్టును ఆశ్రయించింది నిజం కాదా అని నిలదీశారు. చిలకలూరిపేటకు అసభ్యపోస్టులు, విషప్రచార సంస్కృతి తీసుకొచ్చిన ఘనత వైసీపీదేనని విమర్శించారు. పిల్లికోటి వ్యవహారంలో చట్టబద్ధమైన చర్యలుం ఉంటాయని చంద్రబాబు ఎప్పుడో చెప్పారని అన్నారు. వైసీపీ నేతలు తప్పు చేసి రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని అంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. విడదల రజనీ చేసిన తప్పులు ఎక్కడికి పోతాయని నిలదీశారు. చట్టప్రకారం అందరూ శిక్షార్హులేనని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు.

# పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ శ్యామల

హైదరాబాద్ : బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేసినందుకు పలువురి యూట్యూబర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యాంకర్ శ్యామల న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు శ్యామల. అయితే విచారణకు వచ్చిన యాంకర్ నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఒక సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణకు రావాల్సిందిగా గతంలో పోలీసులు ఒకసారి నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులకు ఆమె స్పందించలేదు. ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. అలాగే క్వాష్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు.. ఆమెకు ముందస్తు బెయిల్ ఇచ్చారు. శ్యామలను అరెస్టు చేయవద్దని, నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. అలాగే సోమవారం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని హైకోర్టు చెప్పిన నేపథ్యంలో ఉదయమే శ్యామల విచారణకు వచ్చారు.

# క్యాన్సర్ విజృంభణపై ప్రభుత్వం అప్రమత్తం

## తాజాపరిస్తితులపై మంత్రి సత్యకుమార్ సమీక్ష

అమరావతి : గతకొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్ లోని బలభద్రపురం గ్రామం హాట్ టాపిక్ గా మారింది. పదుల సంఖ్యలో అక్కడి ప్రజలు క్యాన్సర్ భారిన పడడంతో తీవ్రకలకలం రేగింది. అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం ఇంటింటి సర్వే చేస్తూ వైద్య సేవలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించింది. తాజాగా వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కీలక విషయాలు వెల్లడించారు. రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కొంత కాలంగా జరుతున్నాయన్నారు. ఇప్పటికే నాలుగు లక్షల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు.అనపర్తి ఎమ్మెల్యే బలభద్రపురం క్యాన్సర్ బాధితులకు సంబంధించి ప్రస్తావించారు. 30కి పైగా టీంలను బలభద్రపురం పంపడం జరిగిందని అన్నారు. గత మూడేళ్ళలో బలభద్రపురంలో క్యాన్సర్ కారణంగా 19 మంది మరణించారు. ఇప్పుడు 32 సస్పెక్టడ్ క్యాన్సర్ కేస్ లు ఉన్నాయి. దేశంలో 14 లక్షలకు పైగా క్యాన్సర్ కేస్ లు ఉన్నాయి.. ఏపీ లో 73 వేల క్యాన్సర్ కేస్ లు నమోదు అయ్యాయని తెలిపారు. ?పది వేల జనాభా ఉన్న గ్రామంలో 16 క్యాన్సర్ కేసులు ఆవరేజ్ న ఉండాలి. కానీ బలభద్రపురంలో అసాధారణ పరిస్థితి లేదు. క్యాన్సర్ పై ఎప్పటికప్పుడు అవగాహనా కార్యక్రమాలు కల్పిస్తున్నాం. పి హెచ్ సి లో మెడికల్ ఆఫీసర్ లకు ట్రైనింగ్ ఇచ్చాము. మెడికల్ ఆఫీసర్ లు గుర్తించిన తర్వాత మళ్ళీ క్యాన్సర్ పరీక్షలు ఉంటాయి. ఆ తర్వాత తగిన చికిత్స ఉంటుంది.. ప్రాథమిక దశలో గుర్తిస్తే సరైన చికిత్స అందుతుందని తెలిపారు.క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం...

# క్షయ వ్యాధి నివారణపై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నాం..

**చికిత్స, పౌష్టికాహారం అందించి రోగులను ఆరోగ్యవంతులుగా చేస్తున్నాం.**

**జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా. జె.ఉషారాణి**




విజయవాడ : క్షయ వ్యాధి రోగులను గుర్తించి చికిత్సతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించి వ్యాధిని నివారించడం ద్వారా క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా.జె.ఉషారాణి తెలిపారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జిల్లా క్షయ వ్యాధి నివారణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా.జె. ఉషారాణి, డియం అండ్ హెచ్‌వో డా.యం. సుహాసిని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎ.వెంకటేశ్వరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. జె. ఉషారాణి మట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 10 చికిత్స కేంద్రాల ద్వారా 70 వేల 947 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గత ఏడాది 6,404 క్షయవ్యాధిగ్రస్తులకు, ఈఏడాది ఇప్పటివరకు 1,324 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. నిక్షయ్ పోషన్ యోజన పథకం ద్వారా వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల రూ.500లతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. రోగులకు అందించే 500 రూపాయలను మొత్తాన్ని ఈ నెల నుండి ప్రభుత్వం 1000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. క్షయ వ్యాధి సోకిన వారితో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో 48 నిక్షయ్ మిత్రలను ఏర్పాటు చేసి 2,411 మంది రోగులకు ప్రతి నెల పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గత ఏడాది జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులు లేని గ్రామాలుగా నందిగామ మండలం తొర్రగుడిపాడు, వత్సవాయి మండలం ఇందుగపల్లి, జి కొండూరు మండలం చిన నందిగామ, చంద్రలపాడు మండలం ఏటూరు గ్రామాలను గుర్తించడం జరిగిందని ఈ ఏడాది ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు, నందిగామ మండలం పల్లగిరి గ్రామ పంచాయతీలు ఎంపిక అయ్యయాని ఆయా గ్రామాలకు జిల్లా కలెక్టర్ ద్వారా టిబి ముక్తి పంచాయతీ ప్రసంశా పత్రాలను అందజేస్తున్నట్లు డా. ఉషారాణి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. యం. సుహాసిని మట్లాడుతూ వైద్య అధికారులు, సిబ్బంది జిల్లాలో ప్రతి గ్రామంలో పర్యటించి క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మెరుగైన చికిత్సను అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాదపడేవారు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి టిబి లక్షణాలను ఉన్నవారికి పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలలో నిర్వహించే వైద్య పరీక్షలలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తే సంబంధిత రోగుల సమాచారాన్ని తప్పనిసరిగా జిల్లా క్షయ నివారణ అధికారిని దృష్టికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. క్షయ సమూలంగా నివారించేందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. క్షయ వ్యాధి రోగులకు సరైన పౌష్టికాహారం లభించక వ్యాధి నుండి ఉపసమనం పొందలేకపోతున్నారన్నారు. దాతలు ముందుకు వచ్చి రోగులకు ఆరు నెలలపాటు పౌష్టికాహారాన్ని అందించగలిగితే ప్రభుత్వం అందించే మందుల ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించగలుగుతామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సంగ్ కళాశాల, డా. రమేష్ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు క్షయ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రదర్శించిన కళా రూపాలు, రంగవల్లులు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అవగాహన ర్యాలీలో జిల్లా మలేరియా అధికారి డా. మోతిబాబు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. శరత్, ప్రభుత్వ ఆసుపత్రి పల్మనాలజీ డిపార్టిమెంట్ హెచ్‌వోడి డా. సుధీనా, డా. శిరీష, డిప్యూటీ ఆర్‌యంవో డా.శోభారాణి, క్షయ వ్యాధి నివారణ అధికారులు, సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, పాత ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి లేకుండా ఏర్పాట్లు

## అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి : వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి లేకుండా మందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మరోవైపు, వేసవిలో తరచూ అడవుల్లో మంటలు వ్యాపించిన సందర్భాలు ఉన్న నేపథ్యంలో.. అడవుల్లో అగ్నిప్రమాదాలుపై అప్రమత్తంగా ఉండాలన్నారు.. డ్రోన్లతో పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎండ తీవ్రతపై ఎప్పటికప్పుడు ప్రజలను అలర్ట్ చేయాలని అధికారులకు సూచించారు. రోజువారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ మేరకు వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్యారోగ్య శాఖల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదని స్పష్టం చేశారు.. ముందస్తు జాగ్రత్తలతో తీసుకోవడం ద్వారా వడదెబ్బ మరణాలు తగ్గించాలన్నారు. తీవ్ర వడగాలులు వీచే అవకాశమున్న ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని.. ఎప్పటికప్పుడు డ్రోన్లతో పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం సూచించారు. పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం జరగాలని ఆదేశించారు.. ఇక, ఎండల తీవ్రత దృష్ట్యా.. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని స్పష్టం చేశారు..

# తప్పుడు బెయిల్‌పై విచారించిన కోర్టు

అమరావతి : బోరుగడ్డ అనిల్‌పై సోమవారం అనుబంధ పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. కోర్టు నిర్దేశించిన సమయంలోపు జైలు అధికారుల ముందు ఎందుకు హాజరుకాలేదో వివరణ ఇవ్వాలని బోరుగడ్డను హైకోర్టు ఆదేశించారు. అలాగే తప్పుడు ధృవపత్రం సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైనంపై విచారణ నివేదికలను సీల్డ్ కవర్లో కోర్టు ముందు ఉంచాలని పోలీసులకు న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఏపీ హైకోర్టు వారం రోజులకు వాయిదా వేసింది. తన తల్లి ఆరోగ్య సమస్యలతో చెన్నై ఆస్పత్రిలో ఉన్నారని.. తనకు బెయిల్ ఇవ్వాలంటూ గతంలో హైకోర్టులో బోరుగడ్డ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీంతో కోర్టు బోరుగడ్డకు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే ఈ పిటిషన్ దాఖలు చేసిన సమయంలో గుంటూరుకు చెందిన ఓ డాక్టర్ ఇచ్చిన రిపోర్టును కోర్టుకు సమర్పించారు బోరుగడ్డ. తరువాత ఆ సర్టిఫికెట్‌పై పోలీసులు విచారణ చేయగా, అది ఫేక్ డాక్యుమెంట్‌గా తేలింది. దీంతో బోరుగడ్డ వెంటనే లొంగిపోవాలని, జైలు వద్దకు రావాలని పోలీసులు చెప్పగా అతడు ఆలస్యంగా అక్కడకు చేరుకున్నారు. దీనిపై పోలీసులు ప్రశ్నించగా.. వేర్వేరు కారణాలు చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో బోరుగడ్డపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా. అనుబంధ పిటిషన్‌పై ఈరోజు న్యాయస్థానం విచారించింది. నిర్దేశించిన సమయంలోపు ఎందుకు హాజరుకాలేదో వివరణ ఇవ్వాలని అటు బోరుగడ్డ అనిల్‌కు ఆదేశం ఇవ్వడంతో పాటు.. తప్పుడు ధృవపత్రాలు సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైనంపై కూడా పూర్తి స్థాయి నివేదికను సీల్డ్ కవర్‌లో అందించాలని పోలీసులను కోర్టు ఆదేశించింది.

# ఏపీ ఉద్యోగులకు శుభవార్త

అమరావతి : ఏపీ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబుబు అందించింది. ఉద్యోగుల బకాయిలను వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్టు ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం రూ. 6,200 కోట్లు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిధులు విడుదల అవుతున్నాయి. నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి మంగళవారం లేదా బుధవారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. బకాయిలు జమ అవుతున్నాయని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నేతలు ఈ మేరకు ధృవీకరించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విడుదలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు రూ. 6,200 కోట్లు చెల్లించాలని సీఎం నిర్ణయించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. సీపీఎస్, జీపీఎఫ్, ఏపీజీఏఐ కింద ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ రూ.6,200 కోట్లు విడుదల చేసింది. కాగా జనవరిలోనూ రూ.1,033 కోట్ల బకాయిలను ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం చెల్లించిన సంగతి తెలిసిందే. కాగా దీనిపై ప్రభుత్వ ఉద్యోగులు, పించనర్ల పెండింగ్ బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలివ్వడంపై ఏపీ జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాల నాయకులు ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# స్వార్థం కోసమే నా తప్పుడు ఆరోపణలు : ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

అమరావతి : మాజీ మంత్రి విడదల రజిని చేసిన వ్యాఖ్యలపై టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు స్పందించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తమ ఇంట్లోనూ మహిళలు ఉన్నారని, మావాళ్ళకు ఒక న్యాయం, బయటివారికి ఒక న్యాయం ఉండదని అన్నారు. ఫోన్ డేటా, భూముల విషయాలపై ఆరోపణలు చేశారని, 40 ఏళ్లుగా విజ్ఞాన్ విద్యాసంస్థలు నడుపుతున్నామని, ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఒక్క ప్రాంతంలో తమకు భూమి కావాలని ప్రభుత్వాన్ని అడగలేదన్నారు. అమరావతిలో అనేక విద్యాసంస్థలు భూమికోసం దరఖాస్తు చేసుకున్నాయని, తమ వైపు నుంచి ఇప్పటి వరకు ఎలాంటి దరఖాస్తు చేయలేదని శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వేలం వేస్తే మిగతా వారితో పాటు పాల్గొని అధిక ధర చెల్లించి భూమిని పొందామని తెలిపారు. ఇదంతా రజినీతో ఎవరు మాట్లాడించారో తనకు బాగా తెలుసునని అన్నారు. ఒకరిని విమర్శించే ముందు వివరాలు తెలుసుకోవాలని నిజాలు తెలుసుకోకుండా మాట్లాడితే నవ్వులపాలవుతారని అన్నారు. విడదల రజిని మాదిరిగా అబద్ధాలు చెప్పలేనన్నారు. రజినీ తన స్వార్థం కోసం అధికారులను బెదిరించి డబ్బులు లాక్కున్నారని ఆమెపై ఫిర్యాదులు ఉన్నాయన్నారు. పోతారం భాషా, ఎంపీపీ శంకర్ రావు, ముత్తా వాసు, గోల్డ్ శ్రీను, మున్నంగి, అబ్బాస్ ఖాన్, నాగయ్య, ఇలా చాలా మంది దగ్గర రజనీ డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వలేదన్నారు. పది రోజుల క్రితం ఒక మధ్యవర్తిని తన దగ్గరికి పంపించి ఈ కేసును ఆపమని రాయబారం నడిపిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. ఆ స్టోన్ క్రషర్స్‌కు డబ్బులు తిరిగి ఇచ్చేస్తానని చెప్పిన మాట నిజం కాదా.. తప్పులు చేసి, ఇప్పుడు రెడ్ బుక్ రాజ్యాంగం అంటే ఎలా అని ప్రశ్నించారు.



## కుర్రాళ్ల మతిపోగుడుతున్న బాంధవి శ్రీధర్

బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడు దలైన "మసూద" అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె "మిస్టర్ పర్‌ఫెక్ట్", "రభస", "మొగుడు", "రామయ్య వస్తావయ్య", "మజ్ను" వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కని పించింది. అయితే, "మసూద" సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో "మిస్ ఇండియా రన్నరప్"గా నిలిచింది, అలాగే "మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019" మరియు "మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019" టైటిల్స్‌ను గెలుచుకుంది. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ తెలుగు చిత్ర పరిశ్రమలో మరిన్ని మంచి అవకాశాల కోసం చూస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. తన గ్లామరస్ లుక్స్ తో నెటిజన్స్ ను కట్టిపడేస్తుంది బాంధవి. తాజాగా ఈ చిన్నది కొన్ని అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. బోల్డ్ అండ్ బ్యూటీ ఫుల్ ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బ్యూటీ ఆకట్టుకునే సినిమాతో వస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు.



## లుక్స్‌పై కాకుండా.. పనితనంపై దృష్టిపెట్టండి..

### మిల్కీబ్యుటీ కామెంట్‌పై తమన్నా రియాక్షన్

తమన్నా తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసింది. ఈ అమ్మడు విజయ్ వర్మతో డేటింగ్ చేస్తోంది. అయితే గతంలో తమన్నా తనను మిల్కీ బ్యూటీ అనే ట్యాగ్ తో పిలవొద్దు అని చెప్పింది. తనకు మిల్కీ బ్యూటీ అనే ట్యాగ్ ఇవ్వొద్దు అని తెలిపింది. తాజాగా మరోసారి మిల్కీ బ్యూటీ ట్యాగ్ గురించి ప్రస్తావించింది. తమన్నా భాటియాను "మిల్కీ బ్యూటీ" అని పిలవడం గురించి ఆమె ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఓదెల 2' సినిమా ప్రమోషన్ సందర్భంగా తమన్నాను ఓ రిపోర్టర్ ఇలా అడిగారు: "ఒక మిల్కీ బ్యూటీలో శివశక్తి ని చూడాలని ఎలా అనిపించింది.?" దీనికి తమన్నా స్పందిస్తూ, తనను "మిల్కీ బ్యూటీ" అని పిలవడం తనకు సమస్య కాదని, అయితే తన పాత్రల ద్వారా తన సామర్థ్యాన్ని చూపించడంపైనే ఎక్కువ దృష్టి పెడతానని చెప్పింది. ఆమె మాటల్లో, "నన్ను మిల్కీ బ్యూటీ అని పిలవడం గురించి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ నేను ఈ సినిమాలో శివశక్తి పాత్రను పోషిస్తున్నాను, ఇది ఒక ఆధ్యాత్మిక శక్తితో కూడిన పాత్ర. నా పాత్రల ద్వారా నా నటనా సామర్థ్యాన్ని, వైవిధ్యాన్ని చూపించడమే నా లక్ష్యం." అని తెలిపింది. ఆమె తన లుక్స్‌పై కాకుండా తన పనితనంపై దృష్టి పెట్టాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేసింది తమన్నా.

## మన అవార్డులను లాగేసుకుంటున్నారు : దీపికా పదుకొణె

మన దేశంలో ఎంతోమంది ప్రతిభ ఉన్న నటీనటులున్నారనీ, అయితే చాలాసార్లు మనకు రావలసిన అవార్డులను లాగేసుకున్నారని దీపికా పదుకొణె కామెంట్స్ చేశారు. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేశారు. అందులో ఆస్కార్ గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. "భారతదేశం సినీ చరిత్రలో ఎన్నో గొప్ప కథలు తెరకెక్కాయి. కానీ ఆ సినిమాలకు, ఆ కథలకు, నటీనటుల ప్రతిభకు ఏమాత్రం గుర్తింపు రాలేదు. 'చాలాసార్లు మనకు రావాల్సిన ఆస్కార్‌లను లాగేసుకున్నారు. 'ఆర్‌ఆర్‌ఆర్'లోని పాటకు ఆస్కార్ ప్రకటించినప్పుడు నేను ప్రేక్షకుల్లో కూర్చొని ఉన్నాను. ఆ సమయంలో ఎంతో భావోద్వేగానికి గురయ్యాను. నిజానికి ఆ సినిమాతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నేను ఆ సినిమాలో భాగం కూడా కాదు. కేవలం ఒక భారతీయురాలిగా ఇది మన సినిమా అని ఆ క్షణంలో వ్యక్తిగతంగా ఎంతో ఆనందం కలిగింది. ఆ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేను. 'ది బ్రూటలిస్ట్' చిత్రానికి గాను ఈ ఏడాది అడ్రియన్ బ్రాడీ ఉత్తమ నటుడిగా ఆస్కార్ గెలిచినందుకు నేను సంతోషించాను" అని అన్నారు. 2023 ఆస్కార్ వేడుకలో 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని నాటునాటుని పాటనుఉ దీపిక ప్రేక్షకులకు పరిచయం చేశారు. 'డు యూ నో నాటు?' తెలియకపోతే ఇప్పుడు తెలుసుకుంటారు. 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రం నుంచి 'నాటు నాటు' ఇదే..' అంటూ దీపిక ఈ పాటను పరిచయం చేయడం విశేషం.






## వీటీ15పై వరుణ్‌తేజ్ ఆశలు

### హార్రర్, కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో మూవీ

టాలీవుడ్ యాక్టర్ వరుణ్ తేజ్ నటిస్తోన్న తాజా చిత్రం వీటీ15. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కొరియన్ కనకరాజు (వీటీ15 వర్కింగ్ టైటిల్) ఫస్ట్ లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఇండో-కొరియన్ హార్రర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. ఈ మూవీ సోమవారం పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో ఘనంగా మొదలైంది. మేర్లపాక గాంధీ, క్రిష్, హీరోయిన్ రితికానాయక్ ఇతర టీం మెంబర్స్ సమక్షంలో ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రాన్ని టాప్ ప్రొడక్షన్ హౌస్ యూవీ క్రియేషన్స్ ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ తెరకెక్కిస్తోంది. మేర్లపాక గాంధీ వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. ఈ డైరెక్టర్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. కాగా వీటీ 15 ఫస్ట్ లుక్‌లో డ్రాగన్ డిజైన్ ఉన్న జాడిపై కోడ్ లాంగ్వేజ్‌తో ఉన్న క్లాత్ మంటలు అంటుకొని అనుమానాస్పదంగా కనిపిస్తుండగా.. సస్పెన్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో కూడిన కథతో సినిమా ఉండబోతుందని హింట్ ఇచ్చేస్తుంది. ఇక వేట హాస్యాస్పదంగా మారితే అంటూ పోస్టర్‌లో రాసిన క్యాప్షన్ సినిమాపై ఆసక్తిని పెంచేస్తుంది. వరుణ్ తేజ్ చివరగా మట్కా సినిమాలో నటించగా.. బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. ఎఫ్ 3 తర్వాత సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న వరుణ్ తేజ్ మేర్లపాక సినిమాపై భారీగానే ఆశలు పెట్టుకున్నాడు.

## ఆమె అందానికి హద్దులు లేవు


అందాల ముద్దుగుమ్మ బాలీవుడ్ నటి దిశా పటానీ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. లోఫర్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ చిన్నది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు అంతగా అవకాశాలు రాలేదు. కానీ బాలీవుడ్‌లో మాత్రం ఈ బ్యూటీ వరస సినమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. గ్లామర్ పాత్రలతో కుర్రకారును మాయ చేస్తుంది. అయితే తాజాగా ఈ అమ్మడు తన ఇన్ స్టాలో పలు ఫోటోలు పోస్టు చేసింది. అందులో ఐపీఎల్ ఓపెనింగ్ అంటూ షేర్ చేసిన ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దిశా తాజాగా ఐపీఎల్ 2025 ఓపెనింగ్ సెరోమణిలో కనిపించి అందరినీ ఆకట్టుకుంది. క్రిస్టల్స్‌తో తయారు చేయించిన డ్రెస్‌లో తన అందాలను ఆరబోతస్తూ, డ్యాన్స్ పుర్ఫామెన్స్‌తో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతుండటంతో, దిశా పటాని అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్ముడు అభిమానులు.





## ఆమె కూతురితో నటించటానికి కూడా సందేహించను : సల్మాన్‌ఖాన్

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సికందర్. ఈ సినిమాకు మురుగదాస్ దర్శకత్వం వహించారు. ఇందులో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో కనిపించనుంది. ఈ మూవీ మార్చి 30న ఈద్ పండుగ కానుకగా థియేటర్లలోకి రానుంది. అయితే, ఈ సినిమాలో రష్మిక, సల్మాన్ మధ్య ఏజ్ గ్యాప్‌పై నెట్టింట తీవ్ర విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఏజ్ గ్యాప్ వివాదంపై సల్మాన్ స్పందించారు. ఈ మేరకు విమర్శకులకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'నాకు, హీరోయిన్ రష్మికకు మధ్య దాదాపు 31 ఏళ్ల వయసు తేడా ఉందని కొందరు అంటున్నారు. ఏజ్ గ్యాప్ విషయంలో రష్మికకు ఎలాంటి ప్రాబ్లమ్ లేదు. ఆమె తండ్రికి కూడా సమస్య లేదు. వాళ్లకే లేని సమస్య మీకు ఎందుకు..? రష్మికకు పెళ్లయ్యాక ఆమె కూతురితో కూడా నటిస్తా. వాళ్లకు లేని ప్రాబ్లమ్స్ మీకెందుకు..?' అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రస్తుతం సల్మాన్ రియాక్షన్ నెట్టింట వైరల్ అవుతోంది. బాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో సికందర్ ఒకటి. కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు. రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది.







Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com